THE ANDHRA PATRIKA . MADRAS

6 పేజీలు వెల 1 అణా.

సారస్వత పరనానికంటే శాస్త్రిజ్ఞానానికి ప్రాధాన్యం: ప్రమాదకరమైందని ముఖర్జీ ఉద్బోధ
—2 వ పేజీ

ఆంధ్రపత్రిక

ప్రకాశం మంత్రివర్గాన్ని పడగొట్టవద్దని శాసనసభ్యులకు గోపాలరెడ్డిగారి విజ్ఞప్తి
—4 వ పేజీ

Regd. No. M. 1118 సంపుటం 40. సంచిక 279 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO శనివారము 9-1-1954

కర్నూల్లో భవన నిర్మాణంపద్ధుపై కోతతీర్మానాలన్నీ క్రమబద్ధమైనవే

పాకిస్తాన్‌కు 20 కోట్ల డాలర్ల సైనిక సహాయం

అమెరికా నిర్ణయించిందని అంకారాలోని పాక్ రాయబారి ప్రకటన

అంకారా, జనవరి 6. ఇండియా ఆక్షేపణలను లెక్కచేయకుండా, పాకిస్థానుకు 20 కోట్ల డాలర్ల సైనికసహాయం చేయటానికి ప్రెసిడెంట్ ఐసెనిహోవర్ నిశ్చయించారని ఇక్కడి పాకిస్థాన్ రాయబారి కార్యాలయం నేడొక ప్రకటన చేసింది. ఈప్రకటనను టర్కిష్‌పత్రికలన్నీ ప్రకటించినవి.

ఈ వార్తకు ఒక అమెరికన్ వార్తాసంస్థ వార్తను ఆధారంగా ఈప్రకటన తీసుకున్నది తాము పాకిస్థానుకు ఈ సహాయం చేయబోతున్నట్లు అమెరికా విదేశాంగ కార్యాలయం త్వరలో ప్రకటిస్తుందనీ, అసహాయం 2 నెలల్లో పాకిస్థానుకు అందబోతున్నదనీ ఆ వార్త తెలియజేసింది.

అయితే, టర్కీలోని అమెరికన్ రాయబారి కార్యాలయ ఈవిషయంపై పి. టి. ఐ. విలేఖరి అడిగా తాను చెప్పటమో లేదని అన్నాడు.

అమెరికా సహాయంవల్ల కొంపలంటుకోవని జఫ్రుల్లా

పాక్ విదేశాంగ మంత్రి జఫ్రుల్లాఖాన్ నేడు కరాచీలో విలేఖరులతో మాట్లాడుతూ పాకిస్థానుకు అమెరికా సైనికసాయం చేయటంవల్ల ఆసియాలో పరిస్థితులేమీ తలకిందులుగావని అన్నాడు. తమకు తెలిసినంతవరకూ సహాయంచేసే మాత్రం మీదనే ప్రస్తుతం పంప్రదింపులు జరుగుతున్నవి కావు. ఏయేపరికరాలు ఎంతెంత సహాయం చేయాలి అనే విషయాలపై సంప్రదింపులు జరగటంలేదని ఆయన అన్నాడు.

ఏదేశమయినా విదేశాలనుంచి ఆర్థిక సహాయం తీసుకునేందుకూ, సైనిక సహాయం తీసుకునేందుకూ మూలసూత్రాల్లో తేడాలేదనీ, తీసుకున్న ఆర్థిక సహాయానికి సమానమయిన ధనాన్ని ఆయుధ సామగ్రి కొనుక్కునే నిమిత్తం ఆదేశం వినియోగించుకునే అవకాశం ఉన్నదనీ ఆయనఅన్నాడు. ఇండియా అటువంటి సహాయం తీసుకోవటానికి ఏమీ సందేహించటంలేదని ఆయన యెద్దేవా చేశారు.

మధ్యప్రాచ్య దేశాల్లో పాక్-అమెరికన్ ఒప్పందాన్ని గురించి వ్యతిరేకించేవాళ్లు లేరని అన్నాడు.

ఆస్ట్రియా ఎం. పి. విమర్శ

వియన్నా, జనవరి 7. అంతర్జాతీయ పోలిసు యువజన సంఘాధ్యక్షుడూ ఆస్ట్రియా పార్లమెంటు సభ్యుడూ అయిన పీటర్ ప్ఫ్రైరర్ నేడిక్కడ మాట్లాడుతూ ఫ్రాంకో నియంతృత్వం కింద ఉన్న స్పెయినుకు అమెరికా ఆయుధ సహాయం చేసినప్పుడు యూరపు ప్రజలు ఎంతో దిగ్భ్రాంతులయినారో ఇప్పుడు పాకిస్థానుకు చేయదలుస్తున్నందువల్ల ఆసియా ప్రజలు అంతే దిగ్భ్రాంతులయినారని అన్నాడు.

కాశ్మీర్‌ను బలవంతంగా లాక్కునేందుకే పాకిస్థాన్ యీ ఒప్పందం

(2 వ పేజీ చూడుడు)

బంగారం రవాణా

బొంబాయి, జనవరి 7: దేశంలోకి దొంగతనంగా తీసుకువచ్చి రాకెటుతూ పట్టుబడ్డ మేలిమి బంగారం 2 కోట్ల రూపాయల విలువగలది ప్రస్తుతం బొంబాయి బ్యాంకాలలో ఉన్నదని కేంద్ర ఆర్థిక ఉపమంత్రి వేదిక్కడ పెర్కొన్నారు ఈ పదుకును మార్కెట్లోకి విడుదల చేయవలసివున్నదనీ, అయితే ఈ విడుదలవల్ల బంగారు మార్కెట్టుకు ఏమీ దెబ్బ తగిలదనీ ఆయన తెలియజేశారు

అనధికార దొంగ రవాణా పదుకలో దాదాపు 10 మొదలు 20 వంతులవరకే పట్టుబడుతుందనీ, ఈ పరిహార్థుల దగ్గర దొంగ రవాణా అరికట్టటం అన్ని దేశాల్లోనూ కష్టంగానే ఉన్నదనీ వివరించారు.

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఆక్షేపణకు వ్యతిరేకంగా స్పీకర్ రూలింగ్

[ఆంధ్రపత్రిక విలేఖరి]

కర్నూలు, జనవరి 8 ఇవాళ మధ్యాహ్నం 2.30 గంటలకు ఆంధ్రశాసనసభవారు స్పీకరు నల్లపాటి వెంకట్రామయ్యగారి అధ్యక్షతను సమావేశమైనప్పుడు-పబ్లిక్ వర్క్సు మంత్రి నీలం సంజీవరెడ్డిగారు రాజధానిసమస్య కారణంగా అతివాదగ్రస్తంగా పరిణమించిన సివిల్‌వర్క్సు పెట్టుబడి ఖర్చులక్రింద సభవారు రు 5509700 మంజూరు చేయాలని ప్రతిపాదించారు.

రాజధాని సమస్యపై సమగ్రంగా చర్చించేందుకు వచ్చే బడ్జటు సమావేశంలో ఒక అనధికార దినం కేటాయించగలమని శ్రీ ప్రకాశంగారు సభవారికి హామీ నిచ్చారు.

కోతతీర్మానాలు సరియైనవని వాదిస్తూ శ్రీ టి. నాగిరెడ్డి, పి. వి. జి. రాజు, జి. లచ్చన్నగార్లు ప్రసంగించారు. ప్రతిపక్షసభ్యులు హర్షధ్వనులు చేస్తుండగా, స్పీకరు, యీ కోతతీర్మానాలు సక్రమమైనవేనని ప్రకటించారు.

రాజధాని ప్రస్తావించిన కోత తీర్మానాలను ప్రతిపాదించడం క్రమవిరుద్ధమని, తమ అధికారదినమును అసెంబ్లీలో పునఃస్థాపన చేశారు

అదేమో పెద్దమొత్తంకాదనీ, పరిశీలనకు కొట్టివేసిన ఖర్చు మంజూరు చేస్తున్నప్పుడు కాస్త్రాలి కాకపరాలకు పెట్టే యీ ఖర్చును మంజూరు చేయడానికి ఆక్షేపపడ వలసిన అవసరం లేదనీ శ్రీ నీలంసంజీవరెడ్డిగారు రక్షించారు. శ్రీ నీలంసంజీవరెడ్డిగారు ఇల్లా చెప్పారు:- "ఇదేమీ పెద్దమొత్తంకాదు. ఇంకా

(2-వ పేజీ చూడుడు)

'కశ్మీర్ పాకిస్తాన్‌లో చేరలేనిజిన్నాతోఅన్నాను'

ఐతే ఇప్పుడు తనఅభిప్రాయమేమీ చెప్పలేననిగఫర్ ఖాన్ ప్రకటన

కరాచీ, జనవరి 7: కాశ్మీర్ సంస్థానం పాకిస్థాన్‌లో చేరడం తనకుగూడా ఇష్టమైనవిషయమేనని తాను జిన్నా బ్రతికివుండగా, ఆయనతో చెప్పినట్లు సరిహద్దు గాంధి ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ నేడు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ వ్యక్తం చేశారు.

అయితే ఇప్పుడు ఈ విషయాన్ని గూర్చిగాని తన అభిప్రాయం ఏమిటో చెప్పలేనని గఫార్ ఖాన్ ప్రకటన ఇస్తూ అన్నారు.

ఇవ్వాళ్ల ఉదయం 10 గంటలకు గఫార్ ఖాన్ రావల్‌పిండి కైలాగేటు దాటి బయటకు వచ్చారు. ఆయన వెంట పాకిస్థాన్‌కంతకి తిపాలామంత్రి సర్దార్ బహదూర్ ఖాన్ వున్నాడు. ఈయనకూడా సరిహద్దు కాస్త్రీయవాది. సరిహద్దుగాంధి బయటకు రాగానే ఆయన దర్శనం చేసుకోడానికి అద్భుత చేరిన అశేషజనం ఒక్కసారిగా జిందాబాద్ అని నినాదాలు చేశారు. ఆయన్ను పుష్పమాలలు అలంకృతుణ్ణి చేశారు. అనంతరం ఆయన గవర్నమెంటు కారులో ప్రభుత్వం తనకు విడిదిగా ఏర్పాటుచేసిన పబ్లిక్ సర్క్యూట్ భవనానికి బయలుదేరి వెళ్ళారు.

గఫార్ ఖాన్ ప్రస్తుతం ఉదరంలో జబ్బుతో బాధపడుతున్నాడు. ఇవ్వాళ మధ్యాహ్నం రావల్‌పిండిలోని మిలటరీ ఆస్పత్రిలో చేరారు. కొన్నిరోజులపాటు ఆయన ఈ ఆస్పత్రిలో వుండవచ్చునని అనుకుంటున్నారు. తన ఆరోగ్యం విషయమై పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని తనతన్ని ఆస్పత్రిలో చేర్చి పరీక్ష చేయించవలసిందని కోరినట్లూ వెల్లడిచేశారు.

ఖైదులోంచి విడుదలఅయి వచ్చిన అనంతరం నేడు పత్రికా విలేఖరులతో తన ప్రథమసమావేశంలో ఖాన్ ఖాన్ తాను ప్రజలకు సేవచేయడానికి వున్నానని, పూర్వంలాగూడా ప్రజాసేవే తనఉద్యోగం అని, యిప్పుడు అంతేనని అన్నారు. తాను పైనికట్టి, మానవసేవ నాధర్మం. ఆ ధర్మాన్ని తాను ఇప్పటికీ అనుసరిస్తాను అనిఆయన చెప్పారు.

విలేఖరులు ఖాన్ ఖాన్‌ను రాజకీయాలనుగూర్చి ప్రశ్నలు గూడా అన్నవేశారు. ఆయన వీటికి సమాధానం ఇస్తూ తాను రాజకీయవేత్తను కానన్నారు. అయితే ఈ ఆరు సంవత్సరాలలో ఏమి జరిగిందో నాకేమీ తెలియదు. అందువల్లగూడా నే నేమీ చెప్పలేను అని బదులు చెప్పారు.

కాశ్మీర్ వ్యవహారాన్ని గూర్చిన

(2 వ పేజీ చూడుడు)

కోత తీర్మానం వెగ్గినా మంత్రివర్గం రాజీనామా ఇప్పుడు అవసరంలేదట

— ముఖ్యమంత్రి అభిప్రాయం

కర్నూలు, జనవరి 8. సివిల్ వర్కులగురించి కోత తీర్మానంపై ప్రభుత్వానికి విజయం కలుగగలదనే మంత్రివర్గం భావిస్తున్నది విశ్వాసరాహిత్య తీర్మానం ఆమోదిస్తే తప్ప ఒక వేళ కోతతీర్మానం వెగ్గినా మంత్రివర్గం రాజీనామా చెయ్యవక్కర్లేదని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

గతరాత్రి 1-30 గంటలవరకు మంత్రివర్గసమావేశం జరిగింది. రాజధాని సమస్యను తిరిగి చర్చించుటకు ఒక అధికార దినం కేటాయించగలమని ముఖ్యమంత్రి ఒక ప్రకటన కూడా చేయగలరని తెలుపబడుచున్నది సమస్యపై అనధికారదినం వెంటనే కేటాయించాలని కోరుతూ గతరాత్రి శ్రీ పడిమల్లి రామ్మూర్తి పంతులు ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారికి ఒక లేఖ యిచ్చారు.

రాత్రి అసంతృప్తి వదరాకి కాంగ్రెసు కాంగ్రెసు సభ్యులను ముఖ్యమంత్రి పిలిచి, కోతతీర్మానానికి అనుకూలంగా ఓటు చేయడంద్వారా రాజధాని సమస్య పరిష్కారానికి మార్గం సులభం కావలసినదిగా బాగా ఆలోచించుకోవలసినదిగా సరి సరి చెప్పారు. రాజధాని సమస్యను మంత్రివర్గ కోటమి, తద్వారా శాసనసభలోనూ ముడిపెట్టడం పంథించదగిన పనిగ కన్పించినప్పటినుంచీ అసంతృప్తి వర్గానికి కాంగ్రెస్ గురు కాంగ్రెసు వాదులలోకూడ చీలికలు ఏర్పడ్డాయి. రాత్రి 2 గం. వరకు కాంగ్రెస్ సభ్యుల హాస్టలు చాలా హడావిడిగా వుంది ఎవరి మాటిచ్చారు వర్గాలలో నిమగ్నులై వున్నారు. కర్నూలునుంచి రాజధాని మార్పు ప్రయత్నిస్తే తాము రాజీనామా చేస్తామని పంతులరెడ్డిగారు ప్రకటించడమే యీ విచారానికి కారణం అని ఒక గుంటూరు కాంగ్రెస్ సభ్యుడు అన్నాడు. రాజధాని గనుక మారితే నిజంగా అయిన రాజీనామా చేస్తారన్న భావం కొందరు రాజకీయ పత్రికలకు బాగా కలిగించి అయిన ప్రకటించి వుండక పోయినట్లయితే ఆసలు యీ గొడవే వుండేదికాదని (రాజధాని మారినా) ఆకాంగ్రెస్ సభ్యుడు వివరించాడు.

ఆయుధసామగ్రిలో వాటా ఇప్పటేదనిపాక్ ఆరోపణ

నిరాధారమైనట్టిదని భారత ప్రభుత్వ ప్రతినిధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 7: దేశ విభజన సమయమున ఆయుధ సామగ్రిలో పాకిస్థాన్ వాటాను భారతదేశం యివ్వలేదని జనవరి 2 వ తారీఖున పాక్ ప్రధాని మహమ్మదాలీ చేసిన ఆరోపణ సత్యదూరము, నిరాధారము అనీ, వంగతులన్నీ తెలుసుకోకుండా పాక్ ప్రధాని యిట్టి ఆరోపణ చేయడం అత్యంత శోచనీయమనీ ఈ వేళ భారతప్రభుత్వ ప్రతినిధి ఒకరు యిక్కడి చెప్పారు.

వంగతి సందర్భాలను వివరిస్తూ ప్రభుత్వప్రతినిధి ఇలా అన్నారు. విభజన సమయమున ఈ ఉపఖండంలో వుండిన ఆయుధసామగ్రి యుద్ధసమయంలో తెప్పించబడినదై వుండెను అది బ్రిటిషుప్రభుత్వమువారి ఆస్తి ప్రతిఫలం యివ్వండి అని పాకిస్థాన్ తమదని పాకిస్థానుగాని, భారతదేశంగాని చెప్ప వీలులేకుండెను విభజనానంతరం బ్రిటన్ ఇండియా పాకిస్థాన్లు ఒక వప్పందం చేసుకొన్నవి. ఈ వప్పందము ప్రకారం ఈ యుద్ధ సామగ్రి విలువను భారతదేశం చెల్లించడానికి కొంత సామగ్రిని పాకిస్థానుకు యివ్వాల్సి వుండెను. ఈ సామగ్రికి పాకిస్థాన్ భారతదేశానికి ద్రవ్యం చెల్లించవలసి వుండెను. పాకిస్థాను భారతదేశానికి తిరుగు యివ్వాల్సిన విధం గూడా కరాచీలో ఉభయ

(2 వ పేజీ చూడుడు)

కొరియా యుద్ధఖైదీలకు భారతసేనల కాపలా

జనవరి 22 తో సమాప్తం కావాలని సమితి సర్వసేనాని

లేక్ సక్సెస్, జనవరి 8: కొరియా యుద్ధ ఖైదీలకు భారత సేనల కాపలా ఉండటమన్నది జనవరి 22 వ తేదీతో ముగిసిపోవాలని మిత్రరాజ్యాల సర్వసేనాని జనరల్ కాల్ తటస్థ సంఘానికి ఒక సందేశంలో తెలియజేశారు మొన్న తటస్థ సంఘానికి అందిన ఈ రహస్య సందేశం నేడు వెల్లడించబడ్డది.

జనవరి 22 వ తేదీ తరవాత మరి 30 రోజులవరకూ, స్వదేశాలకుపోదల చిన వాళ్లను పంపించటంలో మిత్రసేనలు భారత సిబ్బందికి తోడ్పడుతుందని తటస్థ సంఘం ఫిబ్రవరి 21 వ తేదీన రద్దు అవుతుందనీ జనరల్ కాల్ తన సందేశంలో తెలియజేశారు. జనవరి 22 వ తేదీలోపల రాజకీయ సమావేశం కూడటమన్నది అసాధ్యంగా కనిపిస్తున్నదని ఆయన తెలియజేశారు.

సంప్రదింపులకు నిరాకరణ

జనవరి 22 తరవాతకూడా ఖైదీలను నిర్బంధించి ఉంచే విషయమే తాము కమ్యూనిస్టులతో ఎటువంటి సంప్రదింపులను జరిపేదీ లేదని ఆయన స్పష్టపరిచారు. ఖైదీల విషయమై ఎదిరపక్షంతో సంప్రదింపులు జరుపుతారా అని ఉభయులకూ తటస్థ సంఘం పంపిన లేఖకు ఇది జవాబు

జనవరి 22 వ ఖైదీల విడుదలకు తాము సిద్ధం చేసిన ఏర్పాటును జనరల్ కాల్ అమోదించినట్లు అమెరికన్ కిత సైన్య సేనాని జనరల్ టేలర్ నేడు సియోల్‌లో ప్రకటించారు. దక్షిణ కొరియా రక్షణశాఖవారు కూడా తమకు తా విషయమై మిత్రసైన్యాధికారులతో సమాధానం కుదిరిందని తెలియజేశారు.

ఈ నెల 26-వ తేదీ మొదలు రిపబ్లిక్ వారోత్సవాలు

—ఏ. ఐ. సి. సి. ఆదేశం

సికింద్రాబాదు, జనవరి 8: ఈ నెల 26-వ తేదీ మొదలు రిపబ్లిక్ వారం ఆర్భాటంగా జరపవలసిందిగా కోరుతూ అఖిలభారత కాంగ్రెసువారు ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులకు సందేశం పంపించారు

ఈ వారం పూర్తిగా నిర్మాణ కార్యక్రమానికి వినియోగించబడుతుంది. ఈ నిర్మాణ కార్యక్రమంలో పార్టీ పనిచేయవలసిందిగానూ, ఈ పాదంలోఉత్తమమైన విధానాలకు వారికి హైదరాబాదు కొండూరీ, వ్యవసాయదారుల సమస్యలు పిల్లలు వివిధ ముఖ్యాంశాలను వివరించి చెప్పాలనీ సంస్థాన జాతీయ కాంగ్రెసు పక్షులను ఇవాళ ఉదయం జరిగిన సమావేశంలో పార్టీవారు కోరారు.



గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ పుష్య శు॥ పంచమి 1954 సం॥ జనవరి 9 శనివారం

శ్రీ పంచమి రా 11-18 శత ప 1-34 వర్జ్యం సా 7-55 ల 9-5 వ.

శు॥ షష్ఠి జనవరి 10 ఆదివారం

శు॥ షష్ఠి రా 9-8 పూర్వా ప 12-7 వర్జ్యం రా 9-7 ల 10-57 వ.

ఆంధ్రపత్రిక

ఒడుపులేయని యొడవరించిన పరపక్ష యత్రియమగు తన మనవంబున కగిన ఆ పౌరులను కవనేయుటకిని కరాయుటను కరమరర్మకరమగు కెంపు-(పుటోపాదకము)

శ్రీ విజయ సం॥ పుష్య శు॥ పంచమి

శనివారం

ప్రభుత్వ కర్తవ్యం

రాజధానివిషయమై ప్రభుత్వానికి తాత్కాలికంపరకూ ఒక ఖచ్చితమైనఅభిప్రాయం లేదు. మూడురోజులక్రితం అసెంబ్లీలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకూడా ఈవిషయాన్నే వెల్లడిస్తున్నది. ప్రభుత్వానికి ఖచ్చితమైన అభిప్రాయం లేక ప్రతిపక్షాలకు ఖచ్చితమైన అభిప్రాయాలు వున్నప్పుడు, ప్రభుత్వంవారు ప్రతిపక్ష అభిప్రాయాలను పాటిందడం వారికి, వాళ్ళు పాలిస్తున్న రాష్ట్రానికి మంచిది నేడు అధికారంలో వున్నవారు నూటిగా, రాష్ట్ర క్షేమాన్ని దృష్టిలో వుంచుకుని వ్యవహరిస్తే ఈ సమస్య ఏనాడో పరిష్కారమైవుండేది ప్రభుత్వానికి, ఏ కారణం వల్లనో ఈ సమస్య శీఘ్రపరిష్కారం ఇష్టంగా లేదు. సమస్యను మరింత క్లిష్టంచేయడానికే ప్రయత్నిస్తున్నది. పరిష్కారానికి జరిగే ప్రతిప్రయత్నాన్నీ ప్రతిఘటిస్తున్నది. ఇది రాజనీతిజ్ఞతాగాదు, రాజనీతి చతురతా గాదు.

అసాలోచితంగా బడ్జెట్‌లో అసెంబ్లీహాలు, సెక్రటేరియట్ భవనం, ప్రభుత్వ అతిథిగృహం, నిర్మాణాలకు దాదాపు అయిదున్నర లక్షల రూపాయిల ఖర్చును చేర్చివుండకపోతే అసెంబ్లీ ప్రస్తుత సమావేశంలో ఇంతటి తీవ్ర పరిస్థితి ఏర్పడి వుండేదిగాదు. ముఖ్యమంత్రి రాజధానిపై తిరిగి ప్రకటన చేయడానికి వచ్చే అసెంబ్లీ సమావేశం వరకూ ఆగక ఇప్పుడే ఆ ప్రకటనను చేసివుంటే పరిస్థితుల తీవ్రత కొంతవరకు తగ్గి వుండేది. వారు చేయు సంకల్పించిన ప్రకటన వారి పూర్వ ప్రకటనలకు భిన్నంగా వుండి గలదనే భావించవలసి వుంటుంది పూర్వ ప్రకటనల పునరుద్ఘాటనకే అయితే మరొక ప్రకటన చేయవలసిన అవసరమే లేదు.

వెనుకటి ప్రకటన లన్నింటికీ భిన్నమైన ప్రకటనను చేయదలచినప్పుడు అట్టి ప్రకటనను నిర్నిబంధంగా చేయడం మంచిది ముందెప్పుడో ప్రకటన చేస్తాను గనుక ఇప్పుడు బడ్జెట్‌ను యథాతథంగా ఆమోదిందమని అసెంబ్లీని ముఖ్యమంత్రి అడిగడం ఏమాత్రం సబబుగా లేదు ప్రభుత్వంవారు కర్నూలులో సెక్రటేరియట్, అసెంబ్లీ భవనాల నిర్మాణానికి కేటాయించిన మొత్తాన్ని ఉపసంహరించుకొని తరువాత ప్రతిపక్షాన్ని కొత్త ప్రతిపాదనలను ఉపసంహరించుకోవలసిందిగా కోరితే సమంజసంగా వుండేది. ప్రతిపక్షంకూడా ప్రభుత్వ కోరికను మన్నించడానికి అవకాశం వుండేది

ముఖ్యమంత్రి మరొక విషయాన్ని కూడా గుర్తించి యుండవలసింది కర్నూలులో అసెంబ్లీ భవనాన్ని, సెక్రటేరియట్ భవనాన్ని నిర్మించడానికి అనుమతించిన తరువాత, ఆ అనుమతిని రద్దుచేసివేసి మరో తీర్మానాన్ని ఆమోదింపజాలదు. అసెంబ్లీహాలు, అతిథిగృహం; సెక్రటేరియట్ భవనాల నిర్మాణాన్ని అసెంబ్లీ ఆమోదించిందీ అంటే కర్నూలులో తాత్కాలిక రాజధానిని శాశ్వతం చేసినట్లే అవుతుంది. ప్రభుత్వంవలె అసెంబ్లీ బాధ్యతారహితంగా ప్రవర్తించదు. కనుకనే మేము ఈ సమావేశం ప్రారంభమైనప్పుడే ప్రభుత్వం ఈభవనాల పద్దును ఉపసంహరించుకోవడం అవసరమని విజ్ఞప్తిచేశాం ప్రస్తుతం అధికారంలో వున్నవారికి హితవచనాలనుపాటించే ఆచారంలేదు అయినా ముఖ్యమంత్రి కొంతవరకు తమలభిప్రాయాలను సర్దుకుని రాజధాని విషయమై ప్రత్యేక ప్రకటన చేయగలరని అన్నారు ఆ ప్రకటనను బడ్జెట్ సమావేశం వరకూ వాయిదాపేయడాన్ని మేము హర్షించలేము ఇప్పటికి దాదాపు సంవత్సరంగా ఆంధ్రప్రజానీకం ఈరాజధాని విషయమై తీవ్ర ఆందోళనను పొందుతున్నది. ఈ సమస్య ఇప్పుడు పరిష్కారమైతే బడ్జెట్‌ను ప్రశాంతి వాతావరణంలో తయారుచేయడానికి అవకాశం వుంటుంది. కనుక ప్రభుత్వం ఎలాగూ శాశ్వతరాజధాని సమస్యపై అసెంబ్లీ నిర్ణయాన్ని కోరక తప్పని పరిస్థితులలో, ఇప్పుడే ఈ సమావేశంలోనే అట్టి నిర్ణయం చేయడానికి అసెంబ్లీకి అవకాశం ఇవ్వడం మంచిది.

కృష్ణా రెగ్యులేటరు బ్రిడ్జి శంకుస్థాపన

రాజేంద్రప్రసాద్‌గాని, నెహ్రూగాని జరిపే సూచన

విజయవాడ, జనవరి 8: కృష్ణానదిపై విజయవాడవద్ద నిర్మింపబడుతున్న రోడ్ కమ్ రైల్వే రెగ్యులేటరుకు, భారత రిపబ్లిక్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్‌గాని, ప్రధానమంత్రి నెహ్రూగాని శంకుస్థాపనోత్సవం జరిపెదరని తెలియ వచ్చింది.

కంపు స్థాపనోత్సవం యీ నెలాఖరులోగాని, ఫిబ్రవరి మొదటివారంలోగాని జరుగవచ్చు ఏ తేదీన జరిగేది, రాజేంద్రప్రసాద్, నెహ్రూ గారలతో ఎవరు వచ్చేదీ యింకెంతగా తెలియలేదు. (స్వ. వి)

కృష్ణా డెల్టాకు తుంగభద్రనీరు

విజయవాడ, జనవరి 8: కృష్ణా డెల్టాలో, కృష్ణాజిల్లాలోని 70 వేల ఎకరాలకు, గుంటూరుజిల్లాలో 80 వేల ఎకరాలకు, రెండవ పంటకోసం తుంగభద్ర రిజర్వాయరులో ప్రస్తుతం వృథాగాఉన్న నీరు వదలడం ప్రారంభిస్తారు. (స్వ. వి.)

పాకిస్తాన్‌కు 20 కోట్ల సైనిక సహాయం

(1-వ పేజీ తరువాయి)

చేసుకుంటున్నదని అకాలీ అయినవడు మాస్టర్ తారాసింగ్ నేడు కలకత్తాలో హెచ్చరించారు ఈ ఒప్పందపు పంపిణీలుకు నిరసనగా జమ్మూ ప్రజా పరిషత్ నేడు ఒక పూట హర్తాళ్ జరిపింది.

బొంబాయి ముఖ్యమంత్రి మొరార్జీ దేశాయ్ నేడు అహమదాబాదులో నగర కాంగ్రెసు వర్కర్ల సమావేశంలో మాట్లాడుతూ, భారత దేశాన్ని తిరిగి సైనికబలంపల్ల ఆక్రమించుకుంటానని అనుకునే పాకిస్తాన్ పరాయి శక్తులు ఉంటే, వాళ్లు ముఖ్యంగా తమ కాసకోసం ఆ ఉద్దేశాన్ని వదులుకోవటం మంచిదని హెచ్చరించారు.

పారసత్వ పరవనికంటే శాస్త్రజ్ఞానికి ప్రాధాన్యం

ప్రమాదకరమైనదని మైసూరు యూనివర్సిటీలో రాధాకుముద్ ముఖర్జీ ఉద్బోధ

మైసూరు, జనవరి 8: "అజరామరమైన దివ్యపథమును పొందవలసిన మేము మృత్యుంజయుడు కావడమే మానవుని పరమపురుషార్థమైన ఎడల, విశ్వవిద్యాలయాలు గూడా తమ శాస్త్రజ్ఞానికి కార్యక్రమములో అవశ్యమును, అసత్యమునుత్యజించి, ఉత్తమోత్తమైన జ్ఞానమునకు ప్రాముఖ్యంయిచ్చి, మానవుడు పరమపురుషార్థం పొందడానికి తోడ్పడాలి" అని పార్లమెంటు సభ్యుడు డా॥ రాధాకుముద్ ముఖర్జీ గారు ఈ వేళ మైసూరు విశ్వవిద్యాలయ పట్టప్రదానసభలో ఉపన్యసిస్తూ ఉద్బోధించారు.

విశ్వవిద్యాలయాలు విశాలదృష్టిని అలవరచుకోవాలని చెప్పుతూ ఆయన ఇలా అన్నారు: విశ్వవిద్యాలయాలు ఏకత్వదర్శనమును అలవరచుకోవాలనీ యావత్ ప్రపంచమునకు ప్రయోజనకరములైన ధర్మాలను కట్టుబడివుండాలనీ, జీవకాలములనే పరిమితంకాని పరమజ్ఞానానికి ప్రాధాన్యంయివ్వాలని వాటి పేర్కొని చూచిస్తున్నది. క్రమశిక్షణల దృష్టితో, అసంకుచితదృష్టితో అలోచించే విశ్వవిద్యాలయాలు ఈ విశాల దృష్టిని అలవరచడానికి తిరిగిన సంస్థలని తెలపడం సంతోషమే. విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయ దృక్పథమును అలవరచాలి మానవ ఐక్యభావం అలవరచాలి ఏకప్రపంచంలో సర్వమానవ సోదరత్వానికి, శాంతికి పునాదులు వేయాలి. మానవుడు నిష్కామబుద్ధితో చిత్తశుద్ధితో కర్తవ్యం చేసిన అతనికి జ్ఞానోదయ మవుతుంది. శ్రుతి చెప్పుతున్నట్లు విద్యయా ఒన్నుతే అమృతం" విద్యవల్ల మానవుడు అమృతుడవుతాడు.

శాస్త్రజ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యం

విశ్వవిద్యాలయాలలో ఉత్తమపారమార్థిక పథకపక్షం తక్కువ ప్రాధాన్యము, శాస్త్రజ్ఞానమునకు విశేషప్రాముఖ్యము యిస్తూ వుండడంవల్ల గొప్ప విపత్తు యిప్పుడు విశ్వవిద్యాలయాలను దొరుకొంటున్నది. ఉత్తమ పారమార్థిక గ్రంథాల పఠన తగ్గిపోవడంవల్ల విశ్వవిద్యాలయాలకు పట్టం కట్టుకుంటుంది విషయమై వైజ్ఞానిక నైతిక క్షీణతవల్ల ఇటు శాస్త్రపథకానికి, అటు పారమార్థిక పథకమూగూడా నష్టంవాటిల్లుతుంది ఏ విషయం గ్రహించబడడం లేదు.

రెండవసమస్య విశ్వవిద్యాలయాలలో శాస్త్రపథకానికి సంబంధించినది శాస్త్రం రెండురకాలుగా వున్నది. ఒకటి శాస్త్రసిద్ధాంతాలను పథకం రెండవది యీ సిద్ధాంతాలను పారిశ్రామికాభివృద్ధికనుగుణ పరిస్థితిపరిణామాలకు అనుగుణమగునట్లు ఈ యుగంలో శాస్త్రజ్ఞానము, సాంకేతిక అత్యంతి ప్రాధాన్యం వహిస్తూ వుండడంవల్ల సిద్ధాంతి భాగాలకు ఎక్కువ ప్రాముఖ్యం యివ్వాలా? వినియోగ భాగానికి ఎక్కువప్రాముఖ్యం ఇవ్వాలా? అనేసమస్య ఉదయిస్తున్నది. ఈ రెండురకాల విద్యకు యిప్పుడు సంఘర్షణ యేర్పడివున్నది వినియోగ భాగమునకు ఇచ్చే ప్రాముఖ్యం వల్ల సిద్ధాంతిభాగ పథక నష్టగిల్లదాదని మాత్రము నేను యీ సందర్భమున చెప్పదలచను.

ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో శాస్త్రపథకానికి ప్రాధాన్యం అవసరమవుతున్నది. రెండు ప్రపంచ మహాసంగ్రామాలవల్ల ప్రపంచప్రతిష్ఠ చాలా దూరిపోయింది. ఇప్పుడు మనం అణుయుగంలో వున్నాము. కనుక విశ్వవిద్యాలయాలు శాస్త్ర పాఠ్యక్రమమును పూర్తిగా మార్చివేయవలసి వున్నది. అనేక కొత్త శాస్త్రీయ సమస్యలను మన్నం పరిష్కరించవలసి ఉన్నది విశ్వవిద్యాలయాలు పాతబడిపోయిన శాస్త్రాలను పట్టుకొని పాత పద్ధతులనుడగూడదు పాఠ్యక్రమమును మార్చడంవల్ల యిప్పుడు ఖర్చు తగలవచ్చు విశ్వవిద్యాలయాలు ప్రభుత్వమూ సమన్వయ భారంతో, సహకారభావంతో వ్యవహరిస్తే ఈ ఖర్చులో కొంత భారతప్రభుత్వ సైనిక బడ్జెటు నుండీ లభ్యం కావచ్చు. మనదేశం ప్రపంచ శాంతిని వాంఛిస్తున్నది. విప్పటికీ మనం సన్నద్ధులంగా వున్నంతమాత్రంచేత, జేరక్షణను, భద్రతను దర్శలు తీసుకున్నంతమాత్రంచేత ఇరదేశాలపై దురాక్రమణ చేయదలచుతున్నామని అర్థంకాదు.

విశ్వవిద్యాలయాలకు గ్రామ కేంద్రాలు

పూర్వం మనదేశంలో ఋషులు ప్రశాంతమైన పర్ణశాలలో విద్య చెప్పేవారు. అతి రమ్యమైన పరిసరాలలో వుండిన ఈ ఆశ్రమాలు శాస్త్రజ్ఞానబోధకు, బ్రహ్మజ్ఞానబోధకు కేంద్రాలుగావుంటూవచ్చాయి. జనసామాన్య జీవితానికి ఈ ఆశ్రమాలకు సన్నిహిత సంబంధం వుంటూ వచ్చింది. కాని విశ్వవిద్యాలయాలు పట్టణాలలో యేర్పడినప్పుడు జనసామాన్యుల జీవితానికి ఈజనసామాన్యమునుండి వచ్చిన విద్యార్థుల జీవితానికి అంతరం ఏర్పడినట్లు ఖరహూట్ శిల్పులవల్ల తెలుస్తున్నది. జనసామాన్యంతో సన్నిహిత సంబంధం వుండడానికి గాను, అత్యధిక సంఖ్యాకులకు అత్యధికమైన శ్రేయస్సు చేకూర్చడానికి గాను విశ్వవిద్యాలయాలకు గ్రామాలలో కొన్ని కేంద్రాలు యేర్పరిస్తే బాగుంటుంది ఇప్పుడు విద్యార్థులకు చదువుకునే ప్రతిబంధకంగా వున్నది. విశ్వవిద్యాలయాలలో విద్యార్థులు అన్నిముఖాలకుల ప్రాపాదాల్లో నివసిస్తున్నారు. విద్యార్థిదశలో పూర్తిఅయినతరువాతి జీవితాలు వారికి కనిపెట్టుకుని వుంటవి. ఈపరిస్థితి అలోచనాపరులగు జాయకులకు భయపంకయాలు కలిగించింది."

పారసత్వానికితయారుచేసేవిద్య

గాంధిమహాత్ముని ప్రాతిపదికన విద్యావిధానాన్ని సమర్థిస్తూ డా॥ ముఖర్జీగారు ఇలా అన్నారు: మనదేశం స్వతంత్ర ప్రజాసౌధాన్ని అయిందని ప్రజాసౌధానికు పారసత్వం మూలకందము. ఈపారసత్వ విద్య పేర్పే బాధ్యతి విద్యా సంస్థలపైబడింది. కాశీనగరం నుండి కన్యాకుమారివరకూ భారతదేశం ఏకసూత్రభావము భారతి పౌరులకు వుండడం అత్యవసరము. విద్య చెప్పబడ్డ ప్రతిభారతీయుడు భారతి విజ్ఞానమును, సంస్కృతిని ప్రచారం చేసేవాడుగావుండాలి. మన పతాకములోని ధర్మచక్రము, మనవిజ్ఞానమునకు సంస్కృతికి ఉత్తమమైన చిహ్నము. గాంధీజీ రామరాజ్యానికి, బుద్ధుని ధర్మప్రచారానికి మనపతాకంచిన్నాము"

ఆక్రమమును వదలివల్లుతున్న శిష్యునికి గురువు తైత్తిరీయోపనిషత్తులో ఉపదేశించిన వాక్యాలలో 'సత్యం వద, ధర్మంచర...ఆచార్య దేవోభవ, మాతృదేవోభవ, పితృదేవోభవ ఇత్యాదివాక్యాలతో డా॥ ముఖర్జీ ప్రసంగం ముగించారు.

ఆయుధసామగ్రివాటా: పాక్ ఆరోపణ

(1-వ పేజీ తరువాయి)

ప్రభుత్వాల ప్రతినిధుల సభలో నిర్ణయించబడింది. బిటిషు చెల్లించాల్సిన ద్రవ్యమును భారతదేశం పూర్తిగా చెల్లించి సామగ్రిని స్వీకరించింది. ఈసామగ్రిలో కొంతభాగమును పాకిస్తానుకు పంపింది. 1947 ఆగస్టు 15 నుంచి 1948 జూలై అంతం వరకు యిలా పంపిన సామగ్రికి గానూ ద్రవ్యం కాబట్టి మొదట భారతదేశం ప్రయత్నించింది. దాదాపు 15 లక్షల రూపాయిలు చెల్లించాలని 1948 సెప్టెంబరులో పాకిస్తాన్ కోరాము. పాకిస్తాను విరాకరించి తాము చేసుకున్న ఒప్పందాన్ని తిరస్కరించింది. 1948 డిసెంబరులో జరిగిన అంతరధిని వేళ సభలో ఈవిషయం తిరిగిదర్శకురాగా బాధ్యతను పాకిస్తాను అంగీకరించి వంటనే ద్రవ్యం చెలించడానికి ఒప్పుకున్నది. కాని ఆ తరువాత వాదు నప్పందాన్ని భగ్నంచేశారు. ద్రవ్యం చెల్లించలేగు. ఈ కారణంచేత భారతదేశం తన ఆర్థిక క్షేమలాభాలను కాపాడుకోడానికిగాను పాకిస్తానుకు సరుకులు పంపడం మానివేసింది. ఇది నంకు ప్రుచ్చుకున్న ఆయుధసామగ్రి ద్రవ్యం చెల్లించి, ఇకముందు ప్రుచ్చుకు కి పాయిగ్రికి ద్రవ్యం చెల్లించ వంగీకరించేటట్లయితే తిరిగిపాయిగ్రి సరుకు చేస్తామని తెలిపాము. కనుక విధిజన సమయమున ఆయుధసామగ్రిలో పాకిస్తానుపాటాను భారతదేశం ఇవ్వలేదని ఆరోపించడం ఆశ్చర్యంకలిగిస్తున్నది

ఆంధ్ర సహకారబ్యాంకు మద్రాసు శాఖ

మద్రాసు, జనవరి 8: ఆంధ్రరాష్ట్ర సహకారబ్యాంకు మద్రాసుశాఖా ప్రారంభోత్సవం సెకండ్ లైను బీచ్ వద్దగల భవనాలు మొదట అంతస్తులో సి ఆర్ శ్రీనివాసన్ గారు శేషేదీ పాయంత్రం 5 గం. లకు జరుపుతారు.

మద్రాసు కౌన్సిలు

మద్రాసు జనవరి 8: మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలువారు విన్న పాయంత్రం మురికివాడేయుల స్థలాల నేకరణబిల్లుకు ఆమోదం తెలిపారు

"ఉపాధ్యాయుల జీతాలు బ్రతకడానికైనా సరిపోవాలి"

అఖిలభారత సభ తీర్మానం

కాశీపట్నం, జనవరి 7: దేశంలో ప్రాథమికవిద్యకూ, అంతకు ముందు చెప్పేవిద్యకూ కూడా ప్రభుత్వమే బాధ్యతవహించి, దేశమంతటిలోనూ ఒకేపద్ధతిని ప్రవేశపెట్టాలి అని ప్రథమ అఖిలభారత ప్రాథమికోపాధ్యాయ మహాసభ నేడొక తీర్మానంలో ప్రతిపాదించింది. మూడు రోజుల పరామర్శం నేడు పూర్తి అయింది.

ప్రాథమికోపాధ్యాయుల ప్రస్తుత స్థితిగతులు దుర్భరంగా ఉన్నవని విచారిస్తూ, వారు బతకటానికయినా సరిపోయే జీతాన్ని ఇవ్వాలని మరొక తీర్మానంలో మహాసభ విజ్ఞప్తిచేసింది కేంద్రప్రభుత్వపు స్కేళ్ళప్రకారం అలవెన్సులనూ, ఉచిత గృహవసతినీ, ప్రావిడెంట్ ఫండ్, ఇన్సూరెన్స్ సౌకర్యాలనూ ఇవ్వాలని ఆ తీర్మానం కోరింది. ఉపాధ్యాయుల పిల్లలకు కాలేజీల చదువుతో సహా ఉచితంగా చదువుకునే అవకాశాలు ఇవ్వాలని కోరింది.

ప్రతిసారి, జనవరి 7వ తేదీన 'ఉపాధ్యాయుల దినం' జరిపి, ప్రజల, ప్రభుత్వపు దృష్టిని వారి కోరికల వైపుకు మళ్లించాలని తీర్మానించింది ఉపాధ్యాయుల కోరికలను నిర్వచిస్తూ 1952 జాకపూర్ నగర సమావేశంలో అఖిలభారత విద్యాసమాపతి తయారుచేసిన 'టీచర్స్ చార్టర్' నూ ఈ సభా సమావేశం ఆమోదించినది. అందులో ముఖ్యాంశాలివి:

(1) ప్రతి ఉపాధ్యాయుడూ జాతి నిర్మాణకర్త అని సమాజం గుర్తించి అతడికి గౌరవప్రద జీవితంజరిపే ప్రతిఫలం ఇవ్వాలి. (2) విద్యావిధానాలను నిర్ణయించటంలో, విద్యాలయాలను నిర్వహించటంలోను అతడికి ప్రాతినిధ్యం ఉండాలి. దీనికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి

విద్యార్థులకు అవసరంగాలేదు తుత్తకాలు పెట్టకుండా జాతీయభాషా పఠనం వ్యాయామ శిక్షణాలను పెట్టాలనీ, ఒక్కొక్క ఉపాధ్యాయుడికి 35 నుండి మించి విద్యార్థులను ఉంచకూడదని మరొక తీర్మానంలో కోరబడ్డది.

వివిధ రాష్ట్రాలలో ప్రాథమికోపాధ్యాయుల స్థితిగతులను పరిశీలించటానికీ, నిర్బంధ ఉచిత ప్రాథమికవిద్యను ప్రవేశపెట్టటానికి రాష్ట్రాలు తీసుకుంటున్న చర్యలను పరిశీలించటానికీ ఒక ప్రాథమిక విద్యా విచారణ సంఘాన్ని పెలకోత్సవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ మహాసభ మరొక తీర్మానం చేసింది.

అవినీతి నిరోధానికి ప్రత్యేక ఉద్యోగి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 7: అవినీతి నిరోధకలాపాన్ని నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఒక ఉద్యోగిని నియమించడానికి కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈలఫీసరు సివిల్ శాఖల్లో పని చేస్తున్న అనుభవజ్ఞుడై వుంటాడు. కేంద్ర హోంశాఖలో ఈ పని ఉద్యోగాన్ని నిర్వహిస్తాడు

కాశ్మీర్ సమస్యపై గఫర్ ఖాన్

(1వ పేజీ తరువాయి)

ప్రశ్నలు వచ్చాయి. ఈ సమస్య విషయమై రెండుపార్టీ పాకిస్తాన్ ప్రభుత్వానికి, కాశ్మీర్ ప్రజలకు మధ్య ఒక ఒప్పందం కుదిరితే బాగుంటుందని అనుకుంటున్నాము" "రాజధాని అంటే కోట్లు ఖర్చు అవుతుంది. లక్షలతో కాదు. తిప్పవిధిగా ఈ భవనాలు నిర్మాణానికి పూనుకోవలసి వచ్చినవి. అందులో ఏలాంటి అభిప్రాయభేదము లేకుండా దీన్ని అంగీకరించ గోరుతున్నాము.

పైన చెప్పినట్లే కాక ఇంకొక సరి కొన్ని హంగులుగూడా ఈ పద్దు క్రింద ఉన్నాయి. రాజభవనంలో అతిథులకు వసతి లేదు. పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు ఇక్కడకు వచ్చినప్పుడు గవర్నరుగారు తమ గదిని ఖాళీ చేయాల్సి వచ్చింది. దానికింద కొంత ఖర్చు పెడుతున్నాము. అయితే దీన్ని పరూహారవిధిలోంచి ఖర్చు పెడుతున్నాము. ఇదిగాక మిగిలినవి మద్రాసులో తయారుచేసిన బడ్జెటులోనే. మేము ఖర్చు పెట్టదలచినవి మాత్రమే చెప్పాము. వివరంగా. వీటివల్ల ఎవరికీ కష్టము కలగదని మా అభిప్రాయం. కనుక విశ్రమగీరంగా యీ పద్దునుఆమోదింప గోరుతున్నాము.

ముఖ్యమంత్రి ప్రకటన

ఈ సమయంలో ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులుగారు శౌర్యం కలిపించుకొని ఇల్లాచెప్పారు "నేను ఈ విషయమై కొంచెముసేపు మాట్లాడవలసి వుంది. నేను యిదివరకే చెప్పి ఉన్నాను. రాజధానికి సంబంధించిన కోర్టు తీర్మానాలు కొన్ని ఉన్నాయని నిన్న నేను తెలిపిన అక్షేపణే దీనికికూడా వర్తిస్తుంది. అందుకనే నేను మందుకే చిన్నమనవి చేస్తున్నాను.

శ్రీ చిత్తజల్లు వెంకట కృష్ణరావు (కమ్యూనిస్టు-కాకినాడ) "శ్రీ సంజీవరెడ్డిగారు బడ్జెటులో లేని పెద్ద ఖర్చు సూర్యోదయానికి చెప్పారు నిబంధనల ప్రకారం పద్దులు మొత్తాన్ని పెంచడానికి వీలు లేదు.

ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి:- నేను పద్దును మించి అడగడం గోరడంలేదు.

స్పీకరు:-ఇక కోర్టు తీర్మానాలు ప్రతిపాదింప దలచినవారు ప్రతిపాదించవచ్చు. కాంగ్రెసు సభ్యుడు ముల్లి పూడి రాజేశ్వరరావుగారు తమ కోర్టు తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

కాంగ్రెసు సభ్యుడు నంది కృష్ణమాచార్యులు నిర్ణయాన్ని ఎన్నికైన శ్రీ సీనపాటి ఇందిరాకాంతాచార్యులుగారు కోర్టు తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ 1954 అక్టోబరు ఒకటవతేదీ నాటికి విజయవాడ- గుంటూరు ప్రాంతంలో ఆంధ్రరాష్ట్ర శాశ్వత రాజధాని నెలకొల్పే అవకాశాన్ని చెప్పడానికి రూ 100 లు పద్దులోంచిఖర్చు తగ్గించాలన్నారు. మద్రాసులోఉన్న ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలను ఏప్రిల్ నాటికి విజయవాడ-గుంటూరు ప్రాంతాలకు మార్చాలని మా కోర్టు తీర్మానంలో సూచించారు.

ప్రకాశంగారి ఆక్షేపణ

ముఖ్యమంత్రి ప్రకాశంగారు "శ్రీ ఇందిరాకాంతాచారిగారి కోర్టు తీర్మానంలో శాశ్వత రాజధాని ప్రస్తావన వున్నది. నేను నిన్నటి నా పేరిట ఉన్న పద్దును ప్రతిపాదిస్తూ రాజధాని సంగతి ఈ సమావేశంలో విచారణలోకి రాకూడదని నేను అనలేదే ఉన్నాను ఈ సమావేశంలో ఈ సమస్య తీసుకురావడము రాజ్యాంగ రీత్యా అంగీకరించే పద్ధతిగాదు. న్యాయము గాదు. న్యాయవిరుద్ధమైనది. మీ అధ్యక్షతక్రింద మేము క్రితం సారి పెద్ద చర్చచేసి విచారణచేసిన తరువాత ఇవాళ మళ్ళా. ఇంకొక రూపంలో ఈ శాశ్వతరాజధాని ప్రశ్నయను తీసుకుని వచ్చుటకు ఆ ప్రకారంగాని, రాజ్యాంగ ప్రకారంగాని వీలులేదు"

"వచ్చే సమావేశానికి తీసుకువస్తే అప్పుడు మళ్ళీ ప్రత్యేకంగా ఒకఅవధి కొరకు దీనిని పెట్టుకొని విచారించుకోవచ్చు అని చెప్పాను. ఈ కోర్టుతీర్మానం యీ రూపంగా వస్తుందిగనుక దానిలో శాశ్వత రాజధానిసంగతి వచ్చిందిగనుక దీనికి అవకాశం లున్నప్పుడు సమావేశపర్చే సమావేశంలో రాజధాని విషయం ఆలోచించుకోవడానికి అంగీకరించవచ్చునని కోరుతున్నాను. ఏలాగైనా ఈ ప్రభుత్వాన్ని పడగొట్టడమే ఉద్దేశ్యముగా ఉంచుకోకూడదని కోరుతున్నాను. విస్తారము తీసుకోవాలని లేకుండా శాశ్వతరాజధాని విషయమై చెప్పడానికి అవకాశము లేకుండా పోయింది. శాశ్వతరాజధాని రెండు మూడు నెలలలో ఇంకొకసారి తీసుకొస్తాము అని అన్నారు. తరువాత దానిమీద జరిగిన వ్యవహారం మీకు తెలుసు. సవరణ ఇప్పుడేమి, మీ కాయితాన్ని ప్రెస్ బాలెట్‌లో పెట్టి వచ్చి వతీర్మానమును చర్చ జరగడము తమకు తెలుసు. ఇప్పుడు దాన్ని తిరుగదోడటము కాదనవి. వచ్చేనెలవాళ్ళు లాగ తింటూలుపడుతూ ఉంటే లాభించేదని చెప్పాను.

ఈపద్దులో కొన్ని రాజధాని ప్రస్తావన ఉన్న పదరణలు ఉన్నాయి. చర్చ లేకుండా బడ్జెటును ఆమోదించండి. మళ్లీ బడ్జెటు వచ్చినప్పుడు అవధికొరకు దీనిని పిర్యాటు చేసుకొని అప్పుడు సమగ్రంగా విచారించుకోవచ్చు. ఈ రాజధాని ఈ విషయం మళ్లీ ఈ రూపంలో తీసుకు రాకూడదని చెబుతున్నాను.

ఈ వ్యవహారం మైసలాకాలేదు

శ్రీ తిరిమెల జానిరెడ్డి: శాశ్వత రాజధాని విషయమై వివిధంగా అర్థం రాకూడదు ముఖ్యమంత్రి చెప్పారు. శాశ్వత రాజధానిగూర్చి చర్చించి వరకు తూత్రాన నిర్ణయమైపోయినట్టుగా కాదు అప్పుడు నిర్ణయం చెయ్యలేదు. గనుక నేనిప్పుడు అవకాశం లభించాలి అంటాను. కాబట్టి ప్రస్తుతం, కాబట్టి అని నా కోరికనంతంగా ఉన్నది. విడదీయడానికి వీలులేదు.

ముఖ్యమంత్రి: ఈ వ్యవహారం పరిష్కారం కావేదని జానిరెడ్డిగారు చెబుతున్నారు. పరిష్కారమైపోతుంది. క్రిందటిసారి అల్లా తీర్మానంచేయవలసి వచ్చింది. అంతా తేలిపోయింది. తీర్మానంమీద అంతా అభిప్రాయం ఇచ్చేశారు. తీర్మానానికి సవరణ కూడా వచ్చింది రోశ్కం అప్పారావు సింహంగారి సవరణ ప్రకారం పరిష్కారమై పోయింది. అవకతీర్మానము, కావేదనము తప్ప. పరిష్కారము అయింది. గుంటూరు-విజయవాడ ప్రాంతంలో అభీసులు పెట్టాలన్న సవరణ వచ్చి దాన్ని అదుపు తీర్మానానికి కలుపుకున్నప్పుడు ఫలితం అవిధంగా అయింది.

శ్రీ జానిరెడ్డి: నేను ముఖ్యమంత్రి చెప్పినది అంగీకరించలేను తీర్మానం కాలేదని ప్రతిపాదింపతేటికే తెలుసు.

ముఖ్యమంత్రి చెప్పినదానికి నెల్లూరెడ్డి శ్రీ గొల్లపల్లి శ్రీ శూన్య పాటి విజయరాము గజపతి రాజాగారలు వాదించారు.

ప్రతిపక్షపక్షాల మధ్య ధ్యాన అముఖ్య కోర్టు తీర్మానాలు క్రమంగా ఉన్నవని స్పీకరు ప్రకటించారు. తరువాతి చర్చ జరుగుతోంది.

ప్రభుత్వ కార్యాలయాలకు కొయ్య సామాను

కర్నూలు, జనవరి 7: ఆర్థికమంత్రి విశ్వనాథంగారు యీవేళ అసెంబ్లీలో జి. రామారావుగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ, ప్రభుత్వం, కార్యాలయాలకు కావలసిన కుర్చీలు, బల్లలు వగైరాలను 49 వేల రూపాయలు ఖర్చు చెసి మద్రాసులో కొన్నట్లు తెలియజేశారు

271 కి సిల్వర్ జూబిలీ

జట్టపుటు

మద్రాసు, జనవరి 8.

నేడు శ్రీ విరామపురుయానికి 20 నిముషాల తరువాత సిల్వర్ జూబిలీ జట్టు అంతా 271 పరుగులకు అవుటయింది.

హైదరాబాదు పోలీసు అధికారుల విచారణ

తప్పుడు బిల్లులు తయారుచేసి సొమ్ము కాజేశారన్న ఆరోపణ

సికింద్రాబాదు, జనవరి 7: హైదరాబాదు స్పెషల్ రిజర్వు పోలీసు 6 వ పటాలం కమాండెంటు కేజరు వి. వి. భాటియా పరోక్ష కలుగుకు కంపెనీ కమాండర్లు అవినీతి నిరోధక చట్టంక్రింద హైదరాబాదు జిల్లాజడ్జి కోర్టులో విచారణచేయబడుతున్నారు.

వారంతా ఒక కుట్రపన్ని తప్పుడు బిల్లులు తయారు చేయడంద్వారాను పనివిల్లివారి పేరులో దొంగ సంతకాలు చేయడం ద్వారాను పెద్ద మొత్తాలు గడించారనీ, వీరిపై ఆరోపణ చేయబడ్డది.

కంపెనీ కమాండర్లు పేర్లు, యస్. ఆర్. రాజన్, ధ్యాన్‌సింగ్, మంగోర్సా, మహబూబ్ అలీఖాన్లు, అపరాధ పరిశోధకశాఖవారి విచారణ పూర్తి అయ్యేవరకు అరెస్టు వుద్యోగాల నుంచి సస్పెండు చేయబడినారు. వారు అరెస్టుకాబడి జామీనుపై విడుదలకూడా చేయబడ్డారు.

ఆంగ్లభాషలో విద్య బోధించే స్కూళ్ళు

ప్రవేశాన్ని పరిమితం చేస్తు బొంబాయి ప్రభుత్వ ఉత్తర్వు

బొంబాయి, జనవరి 6: ఇంగ్లీషు భాషలో విద్యాభ్యాసం జరిగే పాఠశాలలుగా తిరగబడుతు ఆంగ్లో-ఇండియన్లను, ఆసియా వాసులు కానివారిని తప్ప మరెవ్వరినీ చేర్చుకోనూడదని బొంబాయి ప్రభుత్వం తన పరిధి కాస్త్రములోని అన్ని పాఠశాలలకు ఉత్తరువు జారీ చేసింది. ఇంగ్లీషు భాషద్వారా విద్య నేర్పుతుంటున్న పాఠశాలల జాబితా ఆంగ్లో-ఇండియన్ పాఠశాలల పాలకవర్గాలవారికి పోయిన యిస్తున్నారు.

ఇప్పుడు ఇంగ్లీషులో బోధ చేస్తున్న పాఠశాలలు ప్రముఖ హిందీనిగాని మరొక భారతీ భాషనుగాని బోధన భాషగా ప్రవేశపెట్టాలనీ, ఆంగ్లో-ఇండియను, యూరోపియను మాత్రమే గాక యితరులు గూడా చదువుకోవడానికి వీలుగా 1954 నుంచి మొదటి తరగతిలో ప్రవేశాలలో బోధ ప్రారంభించాలనీ ప్రభుత్వంవారు ఇంగ్లీషు పాఠశాలలవారికి సలహా యిస్తున్నారు.

మాతృ విద్యావిభాగ వివరణ

ప్రాథమిక పాఠశాలలలోనూ, సెకండరీ పాఠశాలలలోను ఇంగ్లీషు ద్వారా విద్య నేర్పడం అనుచితమని బొంబాయి విద్యాశాఖమంత్రి శ్రీ కిషోరాలాల్‌భాయి ప్రభుత్వ మాతృ విభాగము వివరించుచున్నారు.

"విదేశీయ పరిపాలనలో కుదుపకూడనికి జాగ్యంగలవడింది. ఇంగ్లీషులో పాఠాలు బోధించే పిల్లవాడు సిక్ కాళ్యానికి చేస్తాడు ఈ చర్య అభ్యుదయం కాదుగక పైపైది. ఇతరత్రా స్థానాలు గూడా ఈ విధానాన్ని అవలంబిస్తున్నారని అనుకున్నాను. అయితే ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.

యూనివర్సిటీ పోటీ పరీక్షలకు నేర్చే బొంబాయి విద్యార్థులకు యిది కష్టదాయకమని వాదనను వేరొకటి నిరాకరిస్తూ బొంబాయిరాష్ట్రం అభ్యుదయ రాష్ట్రము. ఈరాష్ట్రవిద్యార్థులు ఈ పరీక్షల విషయమై యోక్కువగా పట్టించుకోరు. ఈరాష్ట్ర యువకులకు పరిశ్రమలలోను, పరిశ్రమలలోను అవకాశాలు మెండుగావున్నాయి రాష్ట్రానికి కావలసిన ఉద్యోగులను తర్ఫీదు చేసే పథకం గూడా ఒకటి వున్నది. అని అన్నారు.

లంకభూములు సాగు చేసే హరిజనులు

కాకినాడ, జనవరి 4: హరిజనులు యిదివరకు నుంచి సాగుచేస్తున్న భూములనుండి వారిని తొలగించరాదనీ, వేలం పెయ్యడం మాడ చేయరాదనీ ప్రభుత్వాన్ని కోరుతూ మొన్న యిక్కడ జరిగిన తూ. గో. జిల్లా వ్యవసాయ కూలీ కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు. శ్రీ పండు లక్ష్మణస్వామిగారు అధ్యక్షతన వహించారు.

జిల్లాలలో ప్రభుత్వం యేర్పాటు చేయనున్న పాలింగు కమిటీలలో హరిజనులను కూడ అధికార సభ్యులుగా నియమించాలనీ ప్లానింగుమంత్రి గారిని కోరుతూ మరో తీర్మానం చేశారు. జిల్లా కార్యవర్గానికి శ్రీ పండు లక్ష్మణస్వామిగారిని అధ్యక్షులుగ ఎన్నుకున్నారు. జనవరి 26వ తేదీలో గాంధీ జిల్లా మొదటివారంలోగాని గోదావరి జిల్లా వ్యవసాయ కూలీ కాంగ్రెసు, జిల్లాస్థాయి లేదు పరిషత్ సంఘాల సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు.

పోలీస్ ఓడలో కాలం గడుపుతున్న భారత బాలుడు

లండన్, జనవరి 6: పోలీసు స్టేషను 'భాటరీ' మరమ్మత్తుకుగాను నిన్న హాట్ హంటర్ నుంచి సండర్‌లాండ్ వెళ్ళినప్పుడు ఒక భారతబాలుడుదానిపై వున్నాడు. ఏదేశమో అతనిని రానివ్వక పోవడంవల్ల అతడు నావలోనే వుండిపోవలసి వచ్చింది. ఈ బాలుని పేరు అతడు మహ్మద్ జాలీ నుర్. వయస్సు 19. మూడు నెలలు యీతడు 'స్టోవ్' గా పనిచేశాడు నావలో నాలుగు 20 నేల పైన్నే పంచారం చేశాడు.

గత అక్టోబరులో తూరుకు కరాచీలో నావలో నాక్కున్నాడు. నావ అధికారులు అతనిని పట్టుకున్నప్పుడు పనిదొరక్క పోవడంవల్ల భారతదేశము నుండి తిమ్మనిపోగొట్టుకున్నట్లు అతడు తెలిపాడు. నవంబరు 12వ తారీఖుటలో ఎమ్ప్రెస్ అధికారులు అతనిని దిగనివ్వలేదు. కనుక అతడు నావలో పోర్టెండులోని దిగియాక వెళ్ళాడు. అక్కడకూడా అతనిని దిగనివ్వలేదు. నావలో అతనిని తిరిగి కరాచీకి తీసుకునిపోవడానికి ఇండియాకు నాని, పాకిస్థానుకు గాని వెళ్లే అనుమతి అతనికి లభించలేదు.

నావ మరమ్మత్తుపనులు జరిగే సమయంలో ఎమ్ప్రెస్ అధికారులు కాల్యాలయానికి తెలుపుతారు. కుదుపు దిగనివ్వకుండా లేదా నావలో ప్రయాణం చేయాలా? అనే విషయాన్ని హోం కార్యాలయం వారు నిర్ణయిస్తారు.

కొరియాఖైదీల హిత బోధ గడువు

పెంచాలని కమ్యూనిస్టు ప్రతిపాదన

హాంకాంగ్, జనవరి 7: కొరియా యుద్ధఖైదీల హితబోధకు యుద్ధవిరమణ ఒప్పందంలో నిర్ణయించబడ్డ 90 రోజుల గడువులో హితబోధ జరగనిరోజుల వారీ గడువును పెంచాలని కమ్యూనిస్టు సేనానులు తిటస్థసంఘాన్ని కోరినట్లు పెకింగ్ రేడియో తెలిపినట్లు పెల్లడించింది. మొత్తం వ్యవధిలో తొమ్మిదవవంతు లోపోత్రమే హితబోధ కార్యక్రమం జరిగిందని వారు తెలియజేశారు.

తిరిగి పాన్‌మున్‌జాన్ సంప్రదింపులు ప్రారంభించేవిషయం తమ ద్వారా ప్రతిపాదనలేమీ జరగలేదని పేదు శాంతినగర్‌లో భారతీయ ప్రతినిధిబృందం తెలియజేశారు. తమకు తెలిపినంతవరకూ అటువంటి ప్రతిపాదనలు మధ్యవర్తులద్వారా కానీ, ప్రత్యక్షంగా కానీ జరగలేదని ఆయన సూచించారు.

ఇటీవల వాషింగ్టన్‌లో అమెరికన్ విదేశాంగ కార్యాలయోద్యోగి ఒకరు మధ్యవర్తులద్వారా ప్రయత్నాలు జరుగుతున్నవని చెప్పినట్లు అమెరికా దూరప్రాచ్యరేడియో పెల్లడించింది.

యుద్ధభయం తొలగింపు ప్రయత్నం

అమెరికాలోని భారతరాయబారి ఉద్బోధ

వాషింగ్టన్, జనవరి 6: కమ్యూనిస్టు దేశాలూ, కమ్యూనిస్టేతర దేశాలు విరోధిగిపి కూర్చోవడం యుద్ధ భయంతో లగిలిచడానికి ముఖాముఖిగా రాయబారాలు జరిగించాలని అమెరికాలోని భారతరాయబారి శ్రీ జి. ఎల్. మెహతా తన దేశ యిక్కడ ఉద్బోధించారు. తన దేశ యిక్కడ జరిగిన ఒక సభలో ఉపన్యసిస్తూ శ్రీ మెహతా ఇలా అన్నారు: యుద్ధ భయము నివారించుకొనుటకు యిప్పుడు సమయమనుకుంటూ వాటిని అప్పుడు విరమించుకుని 87 వ డిక్షనుండింది చేర్చబడినదిగా వాటిని ప్రతిపాదించిన ఎత్యుణ్ణి స్వీకరిస్తారు కోరారు. నియోజక వర్గాల నిర్వాయక సంఘ సభ్యుల ఎన్నిక విషయంలో తన దేమాండును సంబంధం లేదు. కనుక ఆ విషయ ప్రస్తావన ఉన్న మరి రెండు కోరికీ తీర్మానాలను కూడా తోసి వేస్తున్నానని కూడా స్వీకరిస్తారు అన్నారు.

మడకసిరా తాలూకాను మైసూరులో కలపాలనే విషయం ప్రస్తావన కలమలో కోరికీ తీర్మానం కూడా తోసివేయబడింది. ఆతిరవాతి తన కోరికీ తీర్మానం ప్రతిపాదించ వలసిందిగా శ్రీ. కృష్ణారావుగారిని స్వీకరుకోరారు.

ప్రభుత్వ కార్యవిధానాలను గురించి చర్చించడానికి గాను ఈ పద్దుకు కేటాయించబడిన ఖర్చులో నూరు రూపాయల తిగ్గించాలని కోరుతూ కృష్ణారావు (స్వ) గారు కోరికీ తీర్మానం ప్రతిపాదించారు.

సి. వి. కె. రావు (కమ్యూ) గారు కోరికీ తీర్మానాన్ని బలపరుస్తూ మంత్రుల వేతనాలు తిగ్గించుతూ శాసన సభ కింద్రటి సమావేశంలో నిర్ణయించింది. కనుక అ బిల్లును సభవారి పునఃపరిశీలనకు పంపించడం సభానం ప్రజాయులకు విరుద్ధమన్నారు. కొందరు మంత్రులకు అసలు వేతనాల అవసరమే కలిగిందనీ, తక్కువ జీతాలుతీసుకునే ఉద్యోగుల స్థితిగతుల అభివృద్ధికి ప్రభుత్వం ఏమీ చెయ్యలేదనీ శాపునారన్నారు.

ప్రభుత్వం తెలుగును అధికారభాషగా వాడాలనివి. కామా రావు (కమ్యూ) గారు సూచించారు.

ఎస్. వారాయణస్వ (కాం) గారు కోరికీ తీర్మానాన్ని వ్యతిరేకించుతూ మంత్రులు వేతనాల బిల్లును శాసనసభ పునఃపరిశీలనకు, పంపించడం సమంజసంగా ఉన్నదన్నారు.

వాణిగిరెడ్డి ఉద్యోగులు కుదిస్తిని ప్రభుత్వ దృష్టికి తెస్తూ ఎ. నీలా ద్రి రావు రెడ్డి (కృషిక్) గారు మాట్లాడారు.

వేతనాల బిలును శాసనసభ పునఃపరిశీలనకు పంపించే అధికారం ప్రభుత్వానికున్నదని టి. వెంకటరామ రెడ్డి (కాం) గారన్నారు. పెద్దపెద్ద యిట్ ఉద్యోగుల పరిశీలనకు ప్రత్యేక ఉద్యోగిని నియమించినందుకు ప్రభుత్వాన్ని ప్రశంసించారు. ఇతర శాఖలలో కూడా ఇదే విధంగా చేసి అర్హులైన వారిని పై ఉద్యోగాలలోకి పంపించాలన్నారు.

చిన్న చిన్న ప్రభుత్వోద్యోగుల

ప్రసంగంలో సంబంధం పెట్టకుండా వుండడంగూడా కాదు. విదేశాలలో, తన స్వంతబుద్ధిని ఉపయోగించి అంతర్జాతీయ సమస్యలలో నిర్ణయం చేసే విధానమును భారతదేశం అవలంబిస్తున్నది.

ప్రజాస్వామిక సాంఘిక వ్యవస్థలో అభిప్రాయభేదాలు తప్పక వుంటవి రాయబారాల ద్వారా, రాజీమార్గం ద్వారా ఈ విభేదాలను తొలగించుకోవాలి. ఒకపక్షం మరొక పక్షానికి శత్రువుగా లాంగిపోకుండా ఉభయ పక్షాలు రాజీపడ్డప్పుడే అందరికీ భద్రత వుంటుంది.

భారతదేశానికి అమెరికాకు విభేదాలు వున్నాయన్నమాట నిజమే కాని యివి ముఖ్యమైనవి కావు. ఉభయ దేశాల ముఖ్య వున్న విభేదాలకంటె, ఉభయులకు ఏకీభావం కల అంశాలు యెక్కువగా వున్నాయి.

అసియాకు ప్రాతుల్యమైన సమస్యలను పాశ్చాత్య ప్రపంచ దృష్టికి తీసుకొని రావడానికి భారతదేశం కృషి చేస్తున్నది. బలీయమైన రాజ్యాలు లక్ష్య సాధనకు శక్తులను ఉపకరణాలుగా వుండడం ఆసియా దేశాలకు యింతమాత్రమూ యిష్టములేదు."

మంత్రులు, సెక్రటేరియట్ ఉద్యోగుల వేతనాల పద్దు

ఆంధ్ర అసెంబ్లీ ఆమోదం

కర్నూలు, జనవరి 7 శాసనసభ నేటి మధ్యాహ్నం ఫలహారాల అనంతరం సమావేశం కాగానే "గవర్నరు, కార్యదర్శులు, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యాలయోద్యోగుల పద్దుకు 17,67,800 రూపాయలఖర్చు మంజూరుచేయమని కోరే డిమాండును ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారు సభలో ప్రతిపాదించారు. (ఈ సందర్భంలో ముఖ్యమంత్రి ప్రసంగం నిన్నటి ప్రకటించాము.)

ఆ అధికారసమస్యపై సభ్యులు తమ అభిప్రాయం వెలిబుచ్చడానికి స్పీకరు అవకాశమివ్వాలని సి. వెంకటేశ్వర్లు (కమ్యూ) గారన్నారు.

శ్రీ జి. లచ్చన్న (కృషిక్) గారు మాట్లాడుతూ కోరికీ తీర్మానాలన్నింటినీ సభలో ప్రవేశపెట్టడానికి అనుమతినిస్తూ స్పీకరు జనవరి 6 వ ఇచ్చిన రూలింగ్‌ను సభవారిదృష్టికి తీసుకువెళ్ళారు.

రాజధాని సమస్యను ప్రస్తావించుతూ ఈ డిమాండుపై ప్రతిపాదించబడిన రెండు కోరికీ తీర్మానాలనూ (87 వ పద్దు) "సివిల్ సర్వీస్ పెట్టబడి" పద్దు సభవారి పరిశీలనకు వచ్చినప్పుడు ప్రతిపాదించవచ్చునని స్పీకరు అన్నారు. ఆ డిమాండ్‌పై వాటిని ప్రతిపాదించడమే సమంజసమనుకుంటూ వాటిని అప్పుడు విరమించుకుని 87 వ డిమాండుకింద చేర్చబడినదిగా వాటిని ప్రతిపాదించిన ఎత్యుణ్ణి స్వీకరు కోరారు. నియోజక వర్గాల నిర్వాయక సంఘ సభ్యుల ఎన్నిక విషయంతో ఈ డిమాండుకు సంబంధం లేదు. కనుక ఆ విషయ ప్రస్తావన ఉన్న మరి రెండు కోరికీ తీర్మానాలను కూడా తోసి వేస్తున్నానని కూడా స్పీకరు అన్నారు.

మడకసిరా తాలూకాను మైసూరులో కలపాలనే విషయం ప్రస్తావన కలమలో కోరికీ తీర్మానం కూడా తోసివేయబడింది. ఆతిరవాతి తన కోరికీ తీర్మానం ప్రతిపాదించ వలసిందిగా శ్రీ. కృష్ణారావుగారిని స్వీకరుకోరారు.

ప్రభుత్వ కార్యవిధానాలను గురించి చర్చించడానికి గాను ఈ పద్దుకు కేటాయించబడిన ఖర్చులో నూరు రూపాయల తిగ్గించాలని కోరుతూ కృష్ణారావు (స్వ) గారు కోరికీ తీర్మానం ప్రతిపాదించారు.

సి. వి. కె. రావు (కమ్యూ) గారు కోరికీ తీర్మానాన్ని బలపరుస్తూ మంత్రుల వేతనాలు తిగ్గించుతూ శాసన సభ కింద్రటి సమావేశంలో నిర్ణయించింది. కనుక అ బిల్లును సభవారి పునఃపరిశీలనకు పంపించడం సభానం ప్రజాయులకు విరుద్ధమన్నారు. కొందరు మంత్రులకు అసలు వేతనాల అవసరమే కలిగిందనీ, తక్కువ జీతాలుతీసుకునే ఉద్యోగుల స్థితిగతుల అభివృద్ధికి ప్రభుత్వం ఏమీ చెయ్యలేదనీ శాపునారన్నారు.

ప్రభుత్వం తెలుగును అధికారభాషగా వాడాలనివి. కామా రావు (కమ్యూ) గారు సూచించారు.

ఎస్. వారాయణస్వ (కాం) గారు కోరికీ తీర్మానాన్ని వ్యతిరేకించుతూ మంత్రులు వేతనాల బిల్లును శాసనసభ పునఃపరిశీలనకు, పంపించడం సమంజసంగా ఉన్నదన్నారు.

వాణిగిరెడ్డి ఉద్యోగుల కుదిస్తిని ప్రభుత్వ దృష్టికి తెస్తూ ఎ. నీలా ద్రి రావు రెడ్డి (కృషిక్) గారు మాట్లాడారు.

వేతనాల బిలును శాసనసభ పునఃపరిశీలనకు పంపించే అధికారం ప్రభుత్వానికున్నదని టి. వెంకటరామ రెడ్డి (కాం) గారన్నారు. పెద్దపెద్ద యిట్ ఉద్యోగుల పరిశీలనకు ప్రత్యేక ఉద్యోగిని నియమించినందుకు ప్రభుత్వాన్ని ప్రశంసించారు. ఇతర శాఖలలో కూడా ఇదే విధంగా చేసి అర్హులైన వారిని పై ఉద్యోగాలలోకి పంపించాలన్నారు.

'మద్యనిషేధంపై నివేదిక అందేవరకు ఓపిక పట్టాలి'

అసెంబ్లీచర్చకుశ్రీపట్టాభిరామారావుగారిజవాబు

కర్నూలు, జనవరి 7, "మద్యనిషేధ కార్యక్రమ పరిశీలక సంఘంలో ఏ పార్టీకి చెందని నిష్పాక్షికులు సభ్యులుగా నియమింపబడ్డారు ఆ సంఘం వారి నివేదిక వచ్చిన తరువాత ఈ సభ వారు దానిని పరిశీలించి అవసరమని తమకు తోచినట్లు దాన్ని మార్చే అవకాశం ఉంటుంది." అని ఎక్సైజ్ సంకాలడిమాండ్‌కు వచ్చిన కోరికీ తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ మద్యనిషేధ శాఖ మంత్రి శ్రీ ఎన్. వి. పి. పట్టాభిరామారావు గారు ఇలా అన్నారు:

ఎక్సైజ్ సంకాల పద్దులఖర్చులో నూరు రూపాయల తిగ్గించాలని శ్రీ ఎమ్. వెంకటసుబ్బారెడ్డి (ప్ర. బో.) గారు కోరికీ తీర్మానాన్ని ప్రతిపాదించారు. (ఈ వార్త అందినంతే వరకు నిన్న ప్రకటించాము. ఈ డిమాండ్ పథకాలో ఆమోదించబడిన దన్న వార్తకూడా ఆంధ్రపత్రికలో చెబుపడింది. మిగతా వివరాలు నేడు ప్రకటిస్తున్నాము.)

కోరికీ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ వి. వి. కృష్ణంరాజు బహద్దూర్ (కాం) గారు ప్రసంగించారు. గౌరవిత అదర్శాలు విస్మరించవద్దనీ, మద్యనిషేధ కార్యక్రమ పరిశీలకు ప్రభుత్వం నియమించిన సంఘంవారి నివేదిక వచ్చేవరకూ ఓపిక పట్టవలసిందిగాను సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. తొందరపడి మద్యనిషేధం రద్దుచేయరాదనికూడా ఆయన అన్నారు.

సి. సుబ్బారాయుడు (స్వ) గారు కోరికీ తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ మద్యనిషేధంవల్ల గ్రామాలలోని ప్రజలకు చాలా మేలు కలిగిందన్నారు. పరోక్ష విషయాలు తెలియాలంటే మద్యనిషేధం ఇక్కడుండకూడా అధులలో ఉండడానికి ప్రజలు అనుకూలంగా ఉన్నట్లు స్పష్టమవుతుంది. మద్యనిషేధం అనులులోకివచ్చిన తరువాతి కాలంలో దొంగతనాలు ఎక్కువైనట్లు కనుపడడం నిజంకాదు. ఈ కార్యక్రమం సరిగ్గా అమలు జరక్కపోవడానికి కారణం లేదుగా ప్రభుత్వం కమిటీపెట్టాలని కూడా సుబ్బారాయుడు కోరారన్నారు.

మద్యనిషేధం సిద్ధాంతరీత్యా మంచిదే అయినా అమలులో అది విఫలమైందని కె. పట్టాభిరామయ్య (కమ్యూనిస్టు) గారన్నారు.

వి. కంకయ్యనాయుడు (కృషిక్) గారు కోరికీ తీర్మానాన్ని సమర్థిస్తూ ఏజన్సీ ప్రాంతాలలో కలుగుచున్న పాడకం కార్లకు అనుమతులిచ్చే పద్ధతులు రద్దుచెయ్యాలన్నారు.

మద్యనిషేధ కార్యక్రమం అమలు జరపడం కమ్యూనిస్టు మిత్రులు అనుకొంటున్నంత సులభం కాదు. అమలు జరపక ముందు ప్రభుత్వం వివిధ ప్రణాళికలు పరిశీలించడానికి తగినంత వ్యవధి ఇవ్వాలి. బంజరు భూములను పనుంగా పంచిపెట్టేముందు పరిశీలించ వలసిన సమస్యలు చాలా ఉన్నవి. కమ్యూనిస్టులు తమంతట తాము ఏమీ చెయ్యలేక పోగా, ఇతరులు చెయ్యాలేదు అదిచెయ్యలేదు అని ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ప్రజలలో బలం పెంచుకోవడానికి గాను తిలా అయిదు ఎకరాలు ఇస్తామని కమ్యూనిస్టులు చేసేవారికి బాగానాం చేస్తున్నారు."

అంతిలో బాగిరెడ్డిగారు కలిగించుకుని కమ్యూనిస్టుపార్టీ అట్టి బాగానాలు ఎన్నడూ చెయ్యలేదన్నారు.

ఆ తరువాత ప్రకాశంగారు ఇలా ఉపన్యసించారు.

"అవధిక సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రభుత్వం తయారు చేసిన బడ్జెట్‌కు అనుబంధంగానే ఇప్పుడీ బడ్జెట్ తయారు చేయబడింది వచ్చేబడ్జెట్ తయారు చేసేలోగా ఈ రెండు నెలలో ప్రభుత్వం పథకాలు సూచించిన అవసరాలకనుగుణంగా బడ్జెట్‌లో చేర్చవచ్చు, అనులు జరపవలసిన అవసరాలు చిన్న, పెద్ద, అభివృద్ధి ప్రణాళికలున్నవి వాటన్నింటికీ వచ్చే బడ్జెట్‌లో పరిశీలించవలసింది, కనుక ప్రజాతంత్రాలలో అభివృద్ధికి భారతీయప్రభుత్వం అయిదు కోటరూపాయల కేటాయించింది. రాష్ట్రంలోఉన్న పనిజనసంపద, నీటి కాల్వలూ వీలైనంత త్వరగా ఉపయోగంలోకి తీసుకువచ్చి ప్రజాభివృద్ధికి కృషిచేసే కార్యక్రమంలో పూర్తిగా సహకరించవలసిందిగా సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను."

అతరువాత శాసనసభ్యులు కోటితో అనుకూల ప్రతికూలాలను తెలిపే పద్ధతిలో కోరికీతీర్మానంమీద డివిజనుకు పెట్టబడింది. తీర్మానానికి అనుకూలంగా 65, వ్యతిరేకంగా 69 వోట్లు వచ్చినవి. కోరికీ తీర్మానం ఓడిపోయినట్లు స్పీకరు ప్రకటించారు.

ఆ తరువాత ఎక్సైజ్ సంకాలపద్దుకు 16,40,600 రూపాయల ఖర్చుకు శాసనసభ్యుల కోటితో అనుకూల ప్రతికూలాలు తెలిపే పద్ధతిలో వోటింగుకు పెట్టి అది గెలుపొందినట్లు ప్రకటించారు.

ఆ తరువాత సభవారు ఫలహారాలకు వెళ్లారు

పునరావాస శాఖ డిప్యూటీ మంత్రి

హైద్రాబాదుకు రాక: వెంటనే నిజామాబాదు ప్రయాణం

సికింద్రాబాదు, జనవరి 8: భారతప్రభుత్వపు పునరావాసశాఖ డిప్యూటీ మంత్రి మేజర్ జనరల్ కె. కె. భాస్వరేశగారు ఇవాళ ఉదయం ఇక్కడకువచ్చి, వెంటనే రోడ్డుమార్గంగా నిజామాబాదుకు వెళ్లారు. అక్కడ, పశ్చిమ పాకిస్థాన్ నిర్వాసులకు గానుగ కేటాయింపు తలపెట్టిన లాయక్ కాలీ వెరకు తోటను (దాదాపు 10,000 ఎకరాలు) తనిఖీ చేసుకొని, సాయంకాలానికల్లా తిరిగి హైదరాబాదుకు వచ్చివేస్తారు. రేపటిదినం ప్రభుత్వ అధికారులతోనూ, కంటాక్టు సంఘ ప్రతినిధులతోనూ సంప్రతింపులు జరిపి, సాయంత్రం ఓరంగాబాదుకు వెళ్లుతారు.

ఆంధ్రప్రభుత్వపు పోలీసు పద్దు

అసెంబ్లీ ఆమోదం

కర్నూలు, జనవరి 8: "పోలీసు" పద్దు కింద 1, 38, 88,500 రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెట్టవలసి అనుమతించ వలసిందిగా శాసనసభను కోరే డిమాండ్ నేడు ఆమోదింపబడింది.

కోటితో పద్దులు అనుకూల ప్రతికూలాలను తెలిపే పద్ధతిలో ఈ డిమాండ్ మీద వోటింగ్ జరిగింది.

గవర్నరు, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యాలయోద్యోగుల వేతనాల డిమాండును శాసనసభ నిన్న "పోలీసు" పద్దు ఖర్చుకు 1, 38, 63, 500 రూపాయలకు మించని మొత్తం ప్రభుత్వానికి మంజూరు చేయవలసిందిగా సభవారిని కోరుతూ ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు డిమాండును శాసనసభలో ప్రతిపాదించారు.

ఈ సందర్భంలో సంజీవరెడ్డిగారు ఇలా అన్నారు:

"ఇతర ప్రభుత్వోద్యోగుల వేతనాలలో హెచ్చుమార్పే పోలీసులాఖ వేతనాలు కొంతెం వయమే పోలీసు శాఖోద్యోగుల స్థితిగతులు చాలా అభివృద్ధి చెయ్యాల్సిన విషయం వారు తెలుసు అయి శేజర్కొక్క కానిస్టేబుల్ జీతం నెలకు రెండు రూపాయలు ఎక్కువ చేసినా ప్రభుత్వం చాలా ఖర్చు పెట్టవలసి ఉంటుంది. పోలీసు శాఖోద్యోగుల నివాసానికి ఇండ్లు కట్టించవలసి ఉన్నది. ఉద్యోగ ధర్మాల నిర్వహణలో పోలీసుశాఖోద్యోగులు అనేక కష్టాలు ఎదుర్కొనవలసి ఉంటుంది. ప్రజల క్షేమమును దృష్ట్యా వారు అనేక అవసరమైన పనులు వారు చేయవలసి ఉంటుంది. కనుక వారితో సహకరించి వారి విధులు వారు సక్రమంగా నిర్వహించడంలో సహాయపడవలసి ప్రభుత్వం ప్రజలందరినీ కోరుతున్నది."

తమ పేదమను పదవి ఐయ టి నిధిపిర్యరాసకు పోలీసు కానిస్టేబుల్స్ వల్ల వలసిన పనులయంలో ఇప్పుడు శేజర్ జీతాన్ని తేటాను రూ. 1-8-0కు పెంచవలసిన అవసరం నిన్నటి తమ పద్దుకు తేటాయించబడిన మొత్తంలో కంటే రూపాయలు తగ్గించాలని కోరుతూ ఎమ్ వీరభద్రం (కమ్యూ-పర్ వాదా) గారు కోరికీ తీర్మానం ప్రతిపాదించారు.

ఆ తరువాత టి. పోతరాజు. (కమ్యూ - నిజయ వాదు) గారు మాట్లాడుతూ ఇలా అన్నారు:

"పోలీసువారి జీతాలనూ, అలవెన్సులనూ ఎక్కువ చెయ్యాలని కమ్యూనిస్టులు అనడంలో వారి పార్టీ ప్రయోజనమేమీ లేదు. పోలీసుల నెలకు 50 రూపాయల కనీసవేతనం నిర్ణయించి ప్రభుత్వం ఇండు రూపాయలే పెంచే పొరపాటుకు కారణం లేనేలేదు. పోలీసుల నెలకు 50 రూపాయల కనీసవేతనం నిర్ణయించి ప్రభుత్వం ఇండు రూపాయలే పెంచే పొరపాటుకు కారణం లేనేలేదు. పోలీసుల నెలకు 50 రూపాయల కనీసవేతనం నిర్ణయించి ప్రభుత్వం ఇండు రూపాయలే పెంచే పొరపాటుకు కారణం లేనేలేదు. ఆ ప్రకారం ఆ పోలీసుల ఇంటిఅద్దె నిర్ణయించాలి."

పోలీసుశాఖ ఖర్చు తగ్గించి ఆ విధంగా లభించే డబ్బును ఇతర కార్యక్రమాలకు వినియోగించాలని టి. లక్ష్మీనారాయణరెడ్డి (స్వ) గారు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

అంతితలో నిన్నటి సమావేశం ముగిసింది.

హైదరాబాద్ మిల్లుల మూసివేత

కార్మికుల ప్రదర్శనం

సికింద్రాబాదు, జనవరి 8: కేంద్రంలో కార్మికులు పని చేస్తున్న హైదరాబాదు స్పిన్నింగు అండ్ వీవింగు మిల్లులను యజమానులు ఇవాళ ఉదయం మూసివేశారు. కార్మికులు లోపలికి ప్రవేశింపబోయారుగాని లోపల్లేకపోయారు. దరిమిలాను కార్మికులందరూ కార్మికమంత్రి వినాయకరావు విద్యాలంకారుగారికి తమగోడును వెళ్ళబోసుకోవడానికి గాను, ఊరేగింపుగా వెళ్లి పోయినట్లు వెల్లడైంది. మిల్లుల ప్రాంతంలో నివసిస్తే సంఘటనల లేబర్ జరగకుండా పోలీసులను పెట్టవలసి వచ్చింది.

హైదరాబాదుకు మున్సిరాక

సికింద్రాబాదు, జనవరి 8: తెలుగు మధ్యాహ్నం ఉన్నతియా విశ్వవిద్యాలయ పట్టప్రదానసభలో జ్ఞానపీఠపారితోషికాన్ని నివ్వడానికై ఉత్తరప్రదేశ్ గవర్నరు కె. యం. మున్షీగారు బొంబాయినుంచి యివాళ ఇక్కడికి వచ్చారు

మున్షీగారు పోలీసు తర్ఫీదు పూర్వం హైదరాబాదులో ఇండియా ఏజంటు జనరలుగా ఉండిన సంగతి పాఠకులకు తెలిసిందే. ముఖ్యమంత్రి శ్రీ కాశు బ్రహ్మానందరెడ్డి మిత్రులూ, అభిమానులూ చాలామంది అయనకు ఘనమైన స్వాగతమిచ్చారు.

శ్రీమతి దుర్గాబాయిదేశముఖ్

మదరాసు, జనవరి 7: శ్రీమతి దుర్గాబాయిగారు పాలింగ్ కమిటీ కాంగ్రెస్ సేవాశాఖ సభ్యురాలు ఢిల్లీనుండి మదరాసుకు జనవరి 11 వ తేదీ సోమవారం మధ్యాహ్నం విమానంలో వస్తారు. ఆమె 14వ తారీఖు శుక్రవారం సాయంకాలం ఉండి ఆదివారంరాత్రి బయలుదేరి 18 వ తేదీ మధురకు తిరుచినాపల్లికి 19 వ తేదీన వెడుతుంది. ఆ మరుసటి శుక్రవారంనాడు తిరుచినాపల్లి విమానంలో అమెరికాలోంచొచ్చి శుక్రవారం వరకు అక్కడే ఉంటుంది. తిరుచినాపల్లి నుండి శుక్రవారంనాడు మధురకు తిరిగివచ్చి జనవరి 25 వ తేదీ ఉదయం ఢిల్లీ వెళుతుంది.

హైదరాబాదు అసెంబ్లీ బడ్జెట్ సమావేశం

ఫిబ్రవరి 22, 23 తేదుల్లో ఆరంభం

హైదరాబాదు, జనవరి 8: సంస్థాన శాసనసభ బడ్జెట్ సమావేశం వచ్చే ఫిబ్రవరి 22 వ తేదీనగాని, 23 వ తేదీనగాని ప్రారంభించేటట్లు ప్రస్తుతానికి నిశ్చయించబడింది.

ముఖ్యమంత్రి కాశుకృష్ణరావుగారి అధ్యక్షతనను ఇవాళ ఉదయం జరిగిన కాంగ్రెసు శాసనసభ్యులతో జరిపిన సమావేశంలో ఈ సంగతి తెలుపబడింది.

పార్టీకార్యాలయం శాసనసభ్యులు, పరిపాలన కార్యక్రమానికి సంబంధించి సభ్యులు మాట్లాడే సలహాలు విన్నవించే నిమిత్తం ముగ్గురుసభ్యులతో ఒక ఉపసంఘంకూడా నేటి సమావేశంలో ఏర్పాటు చేయబడింది. ఆ ఉపసంఘం సభ్యుల పేర్లనగా: వి. వి. రాజు, గోపాలరావు ఏర్పాటే, మాణిక్యరావు సమావేశాలు జరుపుతారు.

చిత్తూరు సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్

కుదరాసు, జనవరి 6: శ్రీ వి. శ్రీనివాసులు నాయుడుగారు చిత్తూరులో సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు 16-1-54 వ తేదీ నాటికి రిటైరు కావలసి యున్నందున 15 వ తేదీన అయన స్థానంలో డెవలప్ మెంటు అధికారుగా నియమింపబడినారు. శ్రీ జి. వరసింహులుగారు చిత్తూరులో

కావలెను

గణపవరంలో (ప. గోదావరి జిల్లా) మా ఆంధ్రదైనిక, పచిత్రవార, భారతి మరియు పత్రికలను వారి స్వంతి భాధ్యతపై విక్రయించుటకు సమర్థులగు యేజంట్లు కావలెను.

మేనేజరు, ఆంధ్రపత్రిక

పెండరు నోటీసు

కృష్ణాజిల్లా పెనమలూరులో శ్రీ భీమేశ్వరస్వామివారి ఆలయములో దిగువ పనులు చేయించుటకు తి 20-1-54 నేదీ సాయంకాలము 3 గంటలకు మేనేజింగు ట్రస్టీగారిచే సీల్డు పెండర్లు స్వీకరింపబడును

పని వివరం. ఎస్టిమేటు రేట్లు

(1) దేవాలయము రిపైరు	1181-0-0
(2) ధ్వజ స్తంభము రిపైరు	100-0-0
(3) అర్చకుని బిల్లు రిపైరు	300-0-0
మొత్తము రు.	1581-0-0

ఎస్టిమేటు రేటుకు మూడవ వంతు 5/- బోన్ తరావకు సంపవలెను. వివరములు దిగువ వారికి వ్రాసి తెలుసుకొనవచ్చును.

కీ॥ వెంకటసుబ్బారావు,
మేనేజింగు ట్రస్టీ
శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానము
పెనమలూరు పోస్టు. కృష్ణాజిల్లా.

ముద్రాసు, హైకోర్టు
సి. సి. నెం. 442/1953

1918, ఇండియన్ కంపెనీల అక్టునకు యందలి సెక్షన్ 162 ప్రకారం మద్రాసు ట్రాక్టర్స్ లిమిటెడ్ విషయములో.

పిటిషనరు:- ఏ. ఆర్. మహాలింగం, మద్రాసు ట్రాక్టర్స్ లిమిటెడ్ కు, పదవ కంపెనీ యొక్క మేనేజింగ్ డైరెక్టరు.

ఇండియన్ కంపెనీల చట్టపు 166 సెక్షన్ క్రింద పై కంపెనీ వైండ్ చేయుటకు గాను పిటిషను చేసి 29-12-1953 న పిటిషన్ కాపీలు చేయబడినవనియు, పదవ పిటిషన్ చేంబర్సులో విచారణకొరకు నియమించుటకు జడ్జిగారి పనుకుమత 1-2-54 తేదీకి కాయదా వేయబడినదనియు తగిన పిటిషను ఇవ్వడమైనది.

పదవ పిటిషన్‌లో కోరిన ప్రకారము ఆర్డరు యిచ్చుటకు బలపరచదలచిన, లేక అభ్యంతరం పెట్టదలచినవారు మీరు గాని వారి యొక్క వకీలు స్వయముగా గాని, తమ అడ్వకేటు ద్వారా గాని హాజరు కావలెను. పిటిషన్ కాపీ కోరు వారెవరుగాని, అందుకు తగిన రుసుము చెల్లించి తగిన స్టేటుమెంటు పైన కోర్టులో చెల్లించిన తగిన ఖర్చుకు సద్ధి పొందవచ్చును.

కె. వి. శ్రీనివాసరావు, పిటిషనరు అడ్వకేటు, నెం. 89, తంబుచెట్టి, హైకోర్టు, మద్రాసు-1 తారీ॥ పై విధముగా విచారణకు తోడుగు కొదలచిన వారెవరైనా తమ అభిప్రాయములు తెలియచేయుటకు తగు జాగ్రత్త తీసికొనుడు.

"విడిపోయిన పెద్దలు తిరిగి కాంగ్రెస్‌లో చేరాలి"

నెల్లూరు సత్కార సభలో ఆంధ్రప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షుడు బెజవాడ గోపాలరెడ్డిగారి విజ్ఞప్తి

నెల్లూరు, జనవరి 6. ఆంధ్రప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, నిన్న సాయంకాలము తమకు గౌరవార్థం యేర్పాటుచేసిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, కాంగ్రెసునుండి విడిపోయిన మహానుభావులు, త్యాగధనులు, తిరిగి కాంగ్రెసులో చేరి మాతృసంస్థయైన కాంగ్రెసును బలపర్చాలని విజ్ఞప్తిచేశారు.

ప్రజాస్వామ్య సూత్రబద్ధముగా పరిచించి, కాంగ్రెసు సంస్థలను తమ ప్రజాహితములు తీర్చుటకు సంకల్పించుకొన్నప్పుడు చిన్న చిన్న పార్టీలను పెట్టుకొనుట అవసరమని, ఆ పార్టీలన్నింటి విధానాలు తృప్తి పరచలేనివి, కాంగ్రెసు ద్వారా ప్రజల యిష్టార్థములను నెరవేర్చుకొనవలసినదిగూడా శ్రీ గోపాలరెడ్డిగారు విన్నవించారు.

ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికైనందుకు, నెల్లూరు జిల్లాప్రజల పక్షమున, పట్టణ పౌరుల తరపున గోపాలరెడ్డిగారిని అభినందించుటకు జిల్లాకాంగ్రెసు వారు, శ్రీ కే. బాలలక్ష్మీనరసింహారెడ్డి టపుకోటలలో యీ సభ యేర్పాటుచేశారు. నెల్లూరు మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎ. సుబ్బారెడ్డి గారు సభకు అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు తమ ప్రారంభోపన్యాసంలో, కాంగ్రెసుపార్టీ స్థితిని సింహావలోకనం చేసి, యీ నాడు కాంగ్రెసు సంస్థ శ్రీ సంజీవరెడ్డిగారన్నట్లు భిన్న ఖండంగా ఉన్నదని, యీ పరిస్థితి నివర్తక్కడిద్దికాంగ్రెసు ప్రతిష్ఠను పునరుద్ధరించగల శక్తి సంపన్నులు, కార్యదక్షులు శ్రీ గోపాలరెడ్డిగారేనని వారికి ప్రజల అండ దండ లుండగలవని ఆశిస్తున్నానని, అన్నారు.

తరువాత గోపాలరెడ్డిగారు ఉపన్యసిస్తూ, కాంగ్రెసు భవిష్యత్తు మరించి ఎవరూ శంకింపక అవసరం లేదని, గత 30 యేండ్లుగా కాంగ్రెసు సాధించిన ఘనకార్యాలను ఒక్కసారి సింహావలోకనం చేసుకొంటే, కాంగ్రెసువలె యింతటి పవిత్రము, పటిష్ఠమైన సంస్థయో సుస్పష్టముగాగలదని అన్నారు.

కాంగ్రెసు అధికారం స్వీకరించిన పిమ్మట, కాంగ్రెసువారిలో పూర్వమున్న త్యాగబుద్ధి కొంత తొలగినమాట నిజమే, అధికారాలు అవగాహన అవామిమానములకు బయలు దేరును. అందుచే పదాతిత్వరత త్యాగబుద్ధి పడలుట నిజము. కాంగ్రెసువారిలో కలతలకుగూడా యీ అవామిమానకే కారణం. అంతమాత్రాన కాంగ్రెసు పనుపూర్తించుకొన్న ప్రతిష్ఠను కలియదు. పదాతిత్వరత, త్యాగధర్మముగల మహానుభావులు యింకా ఎందరో కాంగ్రెసులో ఉన్నారు. లబ్ధప్రతిష్ఠులైన వారి భాయము కాంగ్రెసు వైపు తిరుగనున్నదని ఆశ కాకుగలదు. 1920 సం॥రము నుండి కాంగ్రెసు జరిపిన పోరాటాలలో పాల్గొన్న త్యాగధనులు చేదూ కాంగ్రెసులో ఉన్నారు. అవాడు పడినంతకాలము అవసరంలేక కాంగ్రెసుపంచను పునరుజ్జీవింప జేయగల స్థైర్యము, విశ్వాసము వారు గలరుఅని గోపాలరెడ్డిగారన్నారు.

180 మంది కాంగ్రెసుసభ్యులు— అన్ని జిల్లాలవారు తమయందు పరమ విశ్వాసముతో, యీ భారము తమపై పెట్టినవారనీ, అన్ని జిల్లాలు తాలూకాలు ఒక్కటిగాభావించి సేవాధర్మముగ విస్మరించకుండా పనిచేస్తామని హామీయిచ్చారు. కాంగ్రెసువారి కర్తవ్యంగురించి ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు యిలా ఉద్బోధించారు:

"ఈనాడు కాంగ్రెసు పక్షము పాలకపక్షముగా మారింది. ఆహారము, వస్త్రములు, విద్య, ప్రజలకు కల్పించి వారి మన్ననలు పొందడం అవసరం. దానికై కాంగ్రెసువారు పోరాటం సాగిస్తూనే ఉన్నారు. ప్రకృతి వైపరీత్యంవల్ల యీ పోరాటం కొంతసన్నగిల్లినమాట నిజమే. దరిద్రజీవితంతో పోరాటంసాగిస్తున్న కాంగ్రెసువారికి ప్రజలసహకారము మానుభూతి ఉంటే విజయం తప్పకుండా లభిస్తుంది.

ఆంధ్రలో కాంగ్రెసు పైపతిడి కల్గినది. వయోవృద్ధులు త్యాగధనులు కాంగ్రెసులో నుండి వెళ్ళిపోయారు. కాంగ్రెసు అంటే గాంధీ, గాంధీ అంటే కాంగ్రెసు, దేశభక్తి అంటే కాంగ్రెసుపై భక్తి అన్న ఇతిహాసాన్ని కాంగ్రెసు ఒక్కటే భరతఖండంలో కీర్తి పొందింది. అదేకదా భక్తి అంటే ప్రేమ, గుజరాత్ బీహారు రాష్ట్రాలు తిరవాతి ఆ నాడు ఆంధ్రకు దక్కింది. యింతలోనే ఎలామటుమాయమైనదో ఆశ్చర్యంగా ఉన్నది. ఇంతటికీ కారణం మనలోమనం కీచులాడుకొనుడమేనని తేలిపోయింది. కాంగ్రెసు నుండి దూరమైపోయి చిన్న చిన్న పార్టీలను పెట్టుకొనిన ఆ మహానుభావులు మరలవచ్చి, మాతృసంస్థయైన కాంగ్రెసులో చేరవలసిందని నేను ప్రార్థిస్తున్నాను. నా ప్రార్థనను వారాలకించి మన్నించి కాంగ్రెసులో చేరి పిన్న వయస్కులైన కాంగ్రెసువారి, ఆశీర్వదించవలసిందని వేడుతున్నాను.

ఒక్క విప్లవంద్వారానే - అందులోనూ హింస ద్వారా విప్లవంద్వారానే ప్రజానీకము కిని పాధింప వీలుగలదని సమ్మోహపార్టీ ఒక కమ్యూనిస్టుపార్టీయే మిగతా యీ చిన్న చిన్న పార్టీలవారెల్లరూ ప్రజాస్వామ్య సూత్రబద్ధముగా పరిచించి, ప్రజాహితములు తీర్చ సంకల్పించుకొన్న ప్పుడు యీ చిన్న పార్టీలు ఎందుకు. ఇవన్నీ కాంగ్రెసులో లీనమైపోయి కాంగ్రెసుద్వారా ప్రజల యిష్టార్థములను నెరవేర్చవచ్చుగదా.

నేను నెల్లూరు కమ్యూనిస్టులతో చర్చించి నిర్వాధం, తిమ్మారెడ్డి గార్లను కాంగ్రెసులోనికి రండని ఆహ్వానించాను. మొదట మన బిల్లు మనం శుభ్రపరుచుకొని వారు కాంగ్రెసులోకి వచ్చేందుకు అనువైన వాతావరణం కల్పించాలి.

దేశానికి స్వాతంత్ర్యాన్ని మనం పొందించి పెట్టిన కాంగ్రెసే, దేశానికి ఆర్థిక సౌష్ఠవాన్ని చేకూర్చి ప్రజాజీవనాలను తీర్చగలదని ముమ్మాటికీ మనం నమ్ముతున్నాను. ప్రజలలో మాకు ఉత్సాహాన్ని రేకెత్తించి ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు వారిని సమాయత్తం చేయడంలో కాంగ్రెసువారిపై గురుతరమైన బాధ్యత గలదు.

ఒక్క ఆర్థిక సౌష్ఠవమనే గాక, లలిత కళల పాంఘికసేవ మొదలగు రంగాలలో ప్రజలను కాంగ్రెసువారు సమాయత్తం చేయాలి.

నేనాతిత్వరత, కార్యదీక్ష కాంగ్రెసువారిలో ఉండవలసినగాని యీనాడు వారికి చెలివిండా పనిఉన్నది.

ఈ ఆరేండ్ల పరిపాలనలో, కాంగ్రెసు ప్రభుత్వాలు ప్రజలకు యేమి చేసినది చేయచున్నది చెప్పే వాడు లేడు. అందుచేతనే యింతో నిరుత్సాహం ప్రబలింది.

'కాంగ్రెసువారు చేదు మందులు గా ఉంటేనే పని చేయగల మనుకొనుట భాలా పొరపాటు. సేవాసక్తి ఉండవలసినగాని వారు పని కరంగాలలో పనిచేయవచ్చు. ఆసేవా తత్పరత దీక్ష యీనాడు కాంగ్రెసువారికి ఎంతైనా అవసరం. అలాంటివారు ఏ కొద్దిమందిచ్చి నిలబడినా, ఆంధ్రలో కాంగ్రెసు ప్రతిష్ఠ పునరుద్ధరింపబడి మన్నిరం కాగలదు ఆంధ్ర కాంగ్రెసుకమ్యూనిస్టులకిరీటములవంటి ఆసెంబ్లీ పథ్యత్వములపై మమకారము లేదని యిరిగి రంగాలలో ప్రజాసేవకు పూనుకొని ప్రజల పహకారం పొందుభాతి పొందవలెనని కోరుచున్నాను.

ఆంధ్రలో వయోవృద్ధులు ఆంధ్రకేసరి ప్రకాశంపంతులుగారు కాంగ్రెసునుండి దూరంగా పోయినా ఆ మహాత్యాగధనుని ఆహ్వానించి, పండితనెహ్రూ, ఆంధ్రరాష్ట్రాన్ని ఆయనకు అప్పగించి చేశారు. ఈ ఎండ్ల వృద్ధాప్యంలో ప్రకాశంగారు పరిపాలనా భారాన్ని నిర్వహిస్తున్నారు వారికిఆంధ్రప్రజలెల్లరూ చేయాతియిచ్చి ఆంధ్రరాష్ట్రాన్ని వారి హస్తములో సుసంపన్నమైన రాష్ట్రంగా వర్ధిల్ల చేయాలని కోరుతున్నాను.

ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడుగా వారి దైవంచిన పరిపాలనలో యెలాటి జోక్యము కల్పించుకొన బోమని వారికి మాట యిచ్చిఉన్నాను. అందరిమూ వారికి అండగ నిల్చి, వారి ప్రభుత్వాన్ని బలపర్చాలి, అని గోపాలరెడ్డిగారు విజ్ఞప్తిచేశారు.

ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి ప్రణాళికల విషయం ప్రస్తావిస్తూ, అన్ని ప్రణాళికలు ఒక్కమాటుగా అమలు జరగాలని పట్టుబట్టడం నిష్ప్రయోజనమని తొందరపడితే అయ్యే పనులు గావని శ్రీ రెడ్డిగారు హెచ్చరించారు.

మద్యనిషేధం రద్దు విషయం ప్రస్తావిస్తూ, యీ సమస్యను ప్రదేశ కాంగ్రెసు సంఘం ఎదుట పెట్టి వారి నిర్ణయం ప్రకారం పోవలెనని అనుకొంటున్నానని అన్నారు.

అనంతరం అధ్యక్షులు ఉపన్యసిస్తూ, అందరు ఐకమత్యంగా ఆంధ్ర ప్రభుత్వాన్ని బలపర్చాలని విజ్ఞప్తి చేశారు.

సవరణ

ఈ నెల 7 వ తేదీ ఆంధ్రపత్రిక మొదటిపేజీ శీర్షిక గల కాలంలో లచ్చన్నగారి ప్రకటనలో "సర్కారు జిల్లాల కమ్మవారికి సర్కారుజిల్లాల రెడ్డికు" అని పొరపాటు దొర్లింది. "సర్కారు జిల్లాల కమ్మవారికీ రాయలసీమజిల్లాల రెడ్డికూ" అని ఉండవలెను.



గుంటూరు పట్టాభిపురంలో, కాంగ్రెసు విహారమునకు గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం.

ప్రకాశంగారి ప్రభుత్వాన్ని పడగొట్టవద్దని ఎం.ఎల్.ఎలకు గోపాలరెడ్డిగారి విజ్ఞప్తి

గవర్నరుపాలనలో ఏపనులూ జరగవనిహెచ్చరిక

రాజధాని విషయంలో కృషిక్ పార్టీ వైఖరిపై విమర్శ

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

నెల్లూరు, జనవరి 6: ప్రస్తుత క్లిష్టపరిస్థితుల్లో ప్రకాశంగారి ప్రభుత్వాన్ని పడగొట్టడం వివేకవంతమైన పనిగాదని, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలద్రోసి గవర్నరు పరిపాలన తెచ్చిపెట్టుకొంటే శాంతిభద్రతల రక్షణ విషయం, ప్రజలకు అవసరమైన పనులేవి జరగవని, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, నిన్న సాయంకాలం యిక్కడ బహిరంగసభలో ఉపన్యసిస్తూ ఆంధ్ర శాసనసభ్యుల సమక్షంలో విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు రాజధాని కైనా కర్నూలులో, ప్రభుత్వోద్యోగుల సమతిగృహాలకు, 25 లక్షల రూ. ఖర్చు చేసినంత మాత్రాన కర్నూలు శాశ్వత రాజధాని కాబోదని, శాశ్వత రాజధాని సమస్యపై అవసరమైన విచారణ జరపవలసినదిగా ప్రజల అభిప్రాయాలను తెలుసుకొనవలసిన బాధ్యత కలదని గోపాలరెడ్డిగారు సలహా యిచ్చారు:

"కాంగ్రెసు రాజధానిగా కర్నూలు అని నిర్ణయించారు. అప్రకారం పని చేసి కొనిపోవలసిన శాశ్వత రాజధాని నిర్ణయం ఇప్పుడే జరిగి తీరాలని పట్టుబట్టడంలో అర్థం లేకుండా వున్నది. రాష్ట్రాలు పునర్విభజనకు, ఫజలాలీ, కమిటీల కేంద్రం నియమించింది. వారి నివేదిక వచ్చినదనాకా ఆగితే ముంచిగిపోయేదేమీ లేదు.

ప్రజాభిప్రాయం నిజముగా, విజయవాడ గుంటూరు ప్రాంతములకే శాశ్వత రాజధాని నిర్ణయించాలని వుంటే అలా కాకుండా చేయడం ప్రజాస్వామ్యానికి తిరస్కారదుకదా. అలాంటప్పుడు కృషిక్ లోక్ పార్టీ అంతి పట్టుబట్టే రంగారావుగారి జన్మదినోత్సవం నాడే ఆంధ్రమంత్రివర్గంలో చేరిన శ్రీలచ్చన్నగారు ఆంధ్ర మంత్రివర్గం చేత రాజధానా పెట్టమని అడిగించే స్థితి, కృషిక్ పార్టీ కల్పించినందుకు చేసేంతో విచారపడుతున్నాను.

గుంటూరు విజయవాడప్రాంతములకు రాజధానిని గొనిపోవుటకే కృషికార్ పార్టీ యీ పనిచేసి ఉండినట్టయితే పంతోషిస్తానుకుంటాను. అలాకాక కేవలం ఈ బడ్జెటులోని ఒక చిన్న కోతి తీర్మానం విషయములో ఇంత తీవ్ర చర్య గైకొని పరిస్థితులు విషమింపజేసిన రంగారావుగారి చర్య క్షామియమే పోధపడుట లేదు. వారి యీ చర్యతో గుంటూరు - విజయవాడ ప్రాంతములలో శాశ్వత రాజధాని విషయము తేలలేదు కదా? ఎందుకీ ప్రతిష్టంభనకు? కేవలం ప్రతిష్ఠకేనా?

ఇంతకూ కర్నూలులో- రాష్ట్రాలక రాజధాని కర్నూలులో 24, 25 లక్షలు ఖర్చుకొంటే ఎందుకు పందిహింపవలెను? శాశ్వత రాజధాని హైదరాబాదునకో- లేక- గుంటూరు విజయవాడ ప్రాంతమునకో పోయినపుడు, ఆ కట్టడములు ప్రాంతీయ కార్యాలయావసరములకు వినియోగించుకొనాక ఇంతలోనే యీపాటికే ఎంతటి అలజడిని చెందడానికి కారణమేమిటో దురూహ్యముగా నున్నది. మద్యనిషేధ చట్టం అమలులో పెట్టిన 1946-47 సంవత్సరాల నాటి నుండి ఇంతదాకా ఆ చట్టం ప్రదేశపెట్టినందున గల్గిన యాపత్తు అంశాలపై లెక్కవేస్తే ఈ నాడు మనం సుమారు 100 కోట రూపాయలు నష్టపోయియున్నాము. ఇంతటి త్యాగంచూపిన మనకు 24, 25 లక్షలు ఒకలెక్కా?

యుద్ధానంతరం విశాఖపట్టణం ఆసుపత్రికై 78 లక్షలదాకా ఖర్చు చేశాము మొదట 46 లక్షలనుకున్నాం కాని 78 లక్షలైంది. కోటిదాకా పోయేటట్లుంది. రాజమండ్రిలో నిర్ఖర్చు కాలేజీకి 48, 49 లక్షలు ఖర్చు చేశాం. పశ్చిమ గోదావరి ఏలూరులోని కళాశాలకు 40, 50 లక్షలుఖర్చు చేశాం. గుంటూరుజిల్లా బాపట్లలోని వ్యవసాయ కళాశాలకు 24, 25 లక్షలు, గుంటూరులోని స్త్రీలకళాశాలకు 4, 5 లక్షలు ఈలాగున ఎన్నో లక్షలు ఆయా జిల్లాల అవసరాన్ని బట్టి ఖర్చు చేశాం కదా! శాశ్వతరాజధానికై కర్నూలులో 24, 25, లక్షలు ప్రభుత్వోద్యోగుల సమతిగృహాలకనీ, శాసనసభ్యుల సమతిగృహాలకనీ ఖర్చుచేస్తే ఇంతలో మునిగిపోయిందేమో అర్థమగుటలేదు. ఈ పాటికే కర్నూలు శాశ్వత రాజధాని అయిపోతుందా? శాశ్వత రాజధాని ఛిన్నచేశ్వర్, చండీఘర్‌లకు కొన్నికోట్లు అయినవి. కాని ఈపాటికే అదుర్దాపడడ మెందుకు విజయవాడ-గుంటూరు ప్రాంతములకే ప్రజాభిప్రాయం కేంద్రీకృతమై ఉన్నదని నమ్మి విశ్వసించేవారికి భయమెందుకు. అత్యవిశ్వాసం లేనపుడు అలా భయపడవలెను, కర్నూలులో యెన్ని లక్షలు ఖర్చుచేసినా ప్రజాబలము విజయవాడ-గుంటూరు ప్రాంతములకే ఉండినచో ఏదో విధిగా రాజధానీ తరలిరావలసియే వుంటుంది ఇది నగ్నసత్యం.

మేం కోరలేదు మీ అంతట మీరు కర్నూలు శాశ్వతరాజధాని అని మీరే చెప్పిపెట్టేవారు. ఆనాటి ఆనందోత్సవాలు దూరుటకై పోవుటకు తెచ్చుకొన్న అప్పులు ఇంకా తీరలేదు. ఇంతలోనే కర్నూలునుండి రాజధాని ఎత్తివేస్తామంటారే ఇదేమిన్యాయమయ్యా! అని ఆ ప్రాంతీయులు ప్రశ్నిస్తున్నారు. ఇంతలో వారి ఆశలూ తీరిపోతుంది. ఫజలాలీ కమిటీ నివేదిక అందినాకే - శాశ్వత రాజధాని హైదరాబాదుకో, లేక గుంటూరు-విజయవాడ - ప్రాంతానికో - కాక విశాఖపట్టణానికో అవుకే నిర్ణయించుకోవచ్చును. ఇంతలో పోయినదేమీ లేదు. ప్రజాభిప్రాయానికి ఆశాదూ విలువనవుంటుంది.

కాబట్టి ఈ క్లిష్ట పరిస్థితిలో మనమంతా ఓపికలేనివి అయిన ప్రకాశంపంతులుగారి మంత్రివర్గాన్ని పడగొట్టే గవర్నరు త్రివేది పరిపాలనను తెచ్చికొని ఎవ్వరునూ ఏమియును కాపుకొనబోవునది లేదు. ప్రజాస్వామ్యపార్టీల మంత్రివర్గంస్థానే శాంతిభద్రతల పరిపాలన యేర్పాటుతప్ప ప్రజలకు ప్రయోజనములు యేమియు సాధింపజాలము. కాబట్టి ఆంధ్ర మంత్రివర్గాన్ని జలపరచుటయే నేడు మన అందరుకు కర్తవ్యము. ఇంతవరకూ కాంగ్రెసువారి విషయంలో ఎట్లుండినా బడ్జెట్ విషయంలోగాని, ఇకముందు ఆంధ్రప్రభుత్వమును బలపరచు విషయంలోగాని ఏమరియుండకూడదనియు కాంగ్రెసు శాసనసభ్యులెల్లరు మంత్రివర్గమునకు అన్ని సమయములలోనూ బలము చేకూర్చుచుండవలెనని నివేదిస్తున్నాను. ముఖ్యంగా మా కేలూరుజిల్లా రాపూరు నియోజకవర్గ సభ్యులు శ్రీ దండమూడి దశరథరామయ్యగారిని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరరావుగారినిగాని మంత్రివర్గమునకు చేయాలని విన్నవలెనని ప్రత్యేకముగానిన్నవిస్తున్నాను. నా యీ విజ్ఞాపనమును వారు త్రోసిపుచ్చరనే విశ్వసిస్తున్నాను.

కృష్ణాజిల్లా వాణిజ్య మండలి

బందరు, జనవరి 4. నిన్న హాయి కాలము స్థానిక ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ భవనములో కృష్ణాజిల్లా వాణిజ్యమండలి వర్షపథ్యసమావేశం కాశీపల్లి త్రిరామలింగారి అధ్యక్షతన జరిగెను కన్వీనరు తిరపుల పట్టిరంగారావుగారు మండలి గురించి జరిగిన కార్యకలాపములపై రిపోర్టును చదివారు. తదనంతరము పారిశ్రామిక సంఘం చేసిన పనులు పరిశీలించబడెను. సభ్యులు సూచించిన సవరణలు పరిశీలించి చివరిదిన సభ్యులు ఏకగ్రీవముగా ఆమోదించారు. ఈ సంఘమును వెంటనే ఇండియన్ కంపెనీల చట్టంక్రింద రిజిస్టరు చేయించాలని తీర్మానించబడెను. ప్రస్తుతము 12 మంది సభ్యులను ఎన్నుకొనడమైనది. వీరి మండి అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, సహాయ కార్యదర్శులు ఎన్నుకొనుటకన్నూ కార్యవర్గంకు నిబంధనల ప్రకారం కావలసిన మిగతా సభ్యులను కో ఆప్టు చేసుకొనుటకున్ను తీర్మానించారు. ఎన్నికైన సభ్యులు శ్రీయుతులు వి. యస్ ఆర్. కృష్ణ (విజయవాడ) యం యల్. యస్. గుప్త, వి రంగారావు డి. విశ్వేశ్వరరావు, ఏ. యస్. రావు కె. మాణిక్యాలరావు, టి. బసవయ్య, కె వెంకటేశ్వరరావు, కె. శ్రీ రాము శాస్త్రి, తోటసుబ్బయ్య, యం. శేషాచలం, బిట్టూరి రామారావుగార్లు.

స్వ. వి.

సారాఉంచుకొన్నందుకు జరిమానా

చీరాల, జనవరి 6. పొగాయిపాలెం గ్రామ కౌపురస్తులు దక్కమళ్ళ అదెయ్య, దక్కమళ్ల రాజారావు, ఆవుల అంకయ్య జెట్టి వెంకయ్య, అనువారలు రగ్యాలన్లు సారా ఉంచుకొన్నందుకు, స్థానిక పబ్లిక్ మేజిస్ట్రేటు తిలా 50-లు జరిమానా విధించారు.

చీరాల పర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. శ్రీహరిరావుగారు, వేటపాలెం సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. వెంకటేశ్వరరావుగారు వీరిని అరెస్టుచేసి కేసు పెట్టారు.

విడుపలపాడు గ్రామంలో పర్చూరు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ యం. అనంతయ్యగారు, చీరాల పర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. శ్రీహరిరావుగారు 16 గ్యాలన్ల సారా దగ్గర ఉంచుకొన్నందుకు యిద్దరిని అరెస్టు చేసి కేసుపెట్టారు. విచారణ జరుగుతుంది.

తెలుగుకవికి విరుదు

8-1-1954 ఆదివారమునాడు ఇండియన్ ఫైన్ ఆర్ట్సు సొసైటీవారి యాజమాన్యమున మద్రాసుగోఖేలేలలో జరుపబడిన పదమ్మపలదు ఇండియా ఉపాధ్యాయులు శ్రీ బాళ్లరు పర్వేపల్లి రాధాకృష్ణగారిచే శ్రీ కోంకి శ్రీ పరిశాస్త్రిగారికి "పద్మవిభూషణ్" అను విరుదు ఇయ్యబడినది. వీరు తెలుగు పద్యములలో రచించిన "శ్రీ భగవద్గీత గీతలు" అను పేరుగల భగవద్గీతాంధ్రీకరణము మిక్కిలి ప్రశంసా పాత్రమైనది.

"బ్రతికివచ్చిన శాసన సభ్యుడు"

హైదరాబాద్ అసెంబ్లీలో విచిత్ర సంఘటన

హైదరాబాదు, జనవరి 6: చనిపోయాడని భావించబడుచున్న ఒక సభ్యుడు నేడు సంస్థాన శాసన సభలో స్పీకరు పేరుపెట్టి పిలవగానే తన స్థానంలో లేచి నిలబడుటం శాసనసభ్యులకు సంభ్రమాశ్చర్యాలు కలుగజేసింది.

ఈయన పేరు అబ్దుల్ రహీమాన్. వీరు ముల్కనేట నియోజకవర్గ శాసన సభ్యులు. పి. డి. పి. పక్షానికి చెందిన వారు.

ఈయన మరణించారన్న వార్త నిన్న యిక్కడ వ్యాపించింది. అయితే తగిన ఖచ్చితమైన ఆధారమేమీ లేకపోవడంచేత, పత్రికలు వాయిదా వేయడానికి స్పీకరు పందిహించి వూరుకున్నారు:

ఇవ్వాళ శాసనసభ తిరిగి సమావేశమైనప్పుడు మొదటిగంటలో స్పీకరు శ్రీ కె యస్. వైద్యాగారు అబ్దుల్ రహీమాన్ గారి మరణ వార్త వుండటం చేత వారి పేరు పెట్టి పిలిచారు. అబ్దుల్ రహీమాన్ గారు తమ స్థానంలో లేచినుంచోగానే, ముఖ్యమంత్రి గౌరవసభ్యుడు పథిలో వుండటం వారు పంతోషం కల్గించింది (నవ్వు) ఆ...మరేమీ లేదు. నిన్న వారిని గురించి యేదో దుర్వార్తవినాధారపడ్డాం" అన్నారు.

"అంటే వారు నూరేళ్ళు జీవిస్తారని అర్థం" అని శ్రీ జేకపాంతే అందుకొన్నారు.

"నూరేళ్ళేమిటి! ఇప్పుడున్న వయస్సుతో పాటు మరో నూరేళ్లు కూడ జీవిస్తారు" అని స్పీకరు అనే టప్పటికి తిరిగి సభ్యులంతా గొల్లున నవ్వారు.

"స్పీకరుగారు జాగురించి చెప్పినదానికి వాస్తవిజ్ఞతి తెలియ జేస్తున్నాను" అని రహీమాన్ గారన్నారు.

ఇంతకూ నిజంగా చనిపోయినది అబ్దుల్ రహీమాన్‌గారే! అయితే అబ్దుల్ రహీమాన్ గారు (చనిపోయినవారు) యీ అబ్దుల్ రహీమాన్ గారు (శాసనసభ్యుడు) ఉంటే పేటలో నే ఉంటున్న మరొక అబ్దుల్ రహీమాన్ గారుట! యు. పి. ఐ.

దిమిలి గ్రామంలో అగ్నిప్రమాదం

సత్వరచర్యకుకలెక్టరుకువిజ్ఞప్తి

కర్నూలు, జనవరి 4: యలమంచిలి తాలూకా దిమిలి గ్రామంలో అగ్నిప్రమాదంవల్ల నష్టపడినవారికి వెంటనే తెగుసహాయం చేయవలసిందిగ కోరుతూ శ్రీ పప్పల బాపుజాయుడు జిల్లాకలెక్టరుకు తంతిపంపారు.

దిమిలి గ్రామంలో ఈనెల 1 వ తేదీన రెండు మూడు పెంకుటిళ్ళలో సహా అయిదువందల ఇళ్లు, వరికుప్పలు, నూర్చిన ధాన్యం సుమారు 40 వేల రూపాయల విలువగల ఆస్తి నష్టంజరిగినట్లు వర్తమానం వచ్చింది. (స్వ. వి.)

పరంగల్లు విద్యార్థుల సేవాసక్తి

పరంగల్లు, జనవరి 5. జిల్లా భారతీ సేవక సమాజం పిలుపును స్వీకరించుకొని ములుగు కమ్యూనిటీ ప్రాంతంలో ములుగు, ఘనపురంరోడ్డు నిర్మించే కార్యక్రమంలో పాల్గొనుటకు వరంగల్లు కాలేజి విద్యార్థులు దాదాపు 40 మంది వెళ్లారు. చలి కాలంకాలేపులు పూర్తి అగువరకు వీరు అద్భుత పని చేస్తారు. స్వ. వి.

నేడే చూడండి!
ఆఖరువరకు నవ్వించే మొదటి తెలుగు చిత్రం
ఈస్టిండియా వారి
పక్కింటి అమ్మాయి
అంజలి రంగింగ
డైరెక్టర్ సీనయ్య

కావలెను

పులస్ మరియు శిల్కు వస్త్రములు, కాల్చులకు ఆర్డర్లు బుక్కు చేయుటకు ఏజెంట్లు కావలెను. అతి కూలమైన వరములు. Bharat Knitting Works, Ludhiana (Pb.)

వేలము నోటీసు

ఈ క్రింద నుదహరించబడిన పొగాకు పెంట్రలు ఎక్సైజు ఆఫీసుబారిచేత వేలము వేయబడును. వివరములు మహబూబునగర్ పెంట్రలు ఎక్సైజు సూపరింటెండెంటువారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

వేదీ	కాలము	సమయము	వేలము పొగాకు పొసుల	కోట
17-1-54	12 గం॥	6974	గద్వాల	
18-1-54	12 గం॥	3844	ఉద్దండాపూరు	
20-1-54	12 గం॥	6498	షేదబల్లి	

ఎస్. శ్రీనివాసన్,
సూపరింటెండెంటు పెంట్రలు ఎక్సైజు.
మహబూబునగర్.

నోటీసు

1920 సం॥ మద్రాసుజిల్లా మునిసిపాలిటీల అక్టు పథకరణకాబడిన ప్రకారం 78-వ సెక్షను (8) వ పథ సెక్షను ప్రకారం 1954-55 సం॥ నుండి అనగా 1-4-54 తేదీ నుండి అనకాపల్లి మునిసిపలు పరిపాలనలో ని, పదవ అక్షరం క్రింద గానీ మరి యే శాసనముల క్రింద గానీ మినహాయింపబడిన ట్రేడు గానీ పంపా మిగిలిన, అన్ని ఇండ్లు, భూములపైన చెల్లుకూయం చేసే పౌరుల యొక్క కార్యములకొరకైన ఆస్తిపన్ను యొక్క చెల్లు, నాటి పంపత్సరికి వినియోగపైన ఒక్కొక్కటి వినియోగములో అర్థ సం॥ 1-8 100 కి॥ రు. 5-8-0 నుండి రు. 7-8-0 లకు పెంచుటకు తగు కాన్సిలువారు నెం

తెనాలి ప్రాంతంలో ఆదిమ జాతుల స్థితి

కేంద్రడిప్యూటీ హోం మంత్రి పరిశీలన

తెనాలి, జనవరి 4: కేంద్రప్రభుత్వ హోంశాఖ డిప్యూటీమంత్రి శ్రీ బి. ఎన్. దత్తార్ గారు నిన్న ఉదయం గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో యిక్కడికి వచ్చారు రైల్వేస్టేషన్‌లో, మేజిస్ట్రేటులతో శ్రీయుతులు, కె. రఘురామయ్య (ఎం. పి), బి. ఎస్. మూర్తి (ఎం. పి), పన్నెలకంటి రాఘవయ్య, తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు వి. సత్యనారాయణ, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు ఆర్. వెంకటసుబ్బయ్య, ఆర్. డి. సి. జాకోబ్, పోలీసు ఆఫీసెంటు సూపరింటెండెంటు ఎస్. వేణుగోపాలరావు గారలు యింకా ప్రముఖులేకలు, వారికి స్వాగతమిచ్చారు. మంత్రిగారికి స్వాగతమివ్వడానికి వచ్చిన వారిలో చిరిగినగుడ్డలుకట్టుకొన్న ఏకాదివాసి కడు. ఈ ఏకాదివి మంత్రిగారు ఆప్యాయంగా కౌగలించుకొని ప్రేమతులకు కొంత సంభ్రమాశ్చర్యాలు కలిగించారు.

తిరువాత మంత్రిగారు నరాసరి చిన్నరావూరు లంబాడి హాస్టలుకు వెళ్లారు. అక్కడ ఆంధ్ర లంబాడిసంఘం తరఫున, ఆంధ్ర హరిజనోద్ధరణ సంఘం తరఫున విజ్ఞాపనలు సమర్పింపబడినవి. ఈ విజ్ఞాపనలకు శ్రీ దత్తార్ సమాధానం చెబుతూ, ఆంధ్రరాష్ట్రం దూరుడిక అనితెలియలంలో కి, ఆంధ్రులను, ముఖ్యంగా తినతో పాటు కలసి పనిచేసేవారిని పెద్దయ్యలు తిరగతులను జాతులను కలుపుకొని గలిగి ఉండుకు చాలా సంతోషిస్తున్నాను అని అన్నారు.

"ఆంధ్రలో షెడ్యూల్డు తరగతి ప్రజలు చాలామంది ఉన్నారు. వారి ఉద్ధరణకు ప్రభుత్వం పూనుకొన్నది. వారి స్థితిగతు లేలాగున్నవి, వారి కెంతసహాయం చేయాల్సి ఉంటుందీ స్వయంగా తెలుసుకొనడానికి వచ్చాను" అని శ్రీ దత్తార్ తెలియజేశారు.

ఆ తిర్వాత శ్రీ దత్తార్ షెడ్యూల్డు తరగతుల బాలబాలికలకు గానం కటవటమూ శ్రద్ధతోనైన సందర్శించి, బాలబాలికలకు ఎలాంటి ఆహారం యిస్తున్నదీ హాస్టలు మేనేజరు మీ మమ్మల్ని సరిగా చూస్తున్నారా అని బాలబాలికల నడిగి తెలుసుకొన్నారు.

తిరువాత ఏకాదివికాలనికి వెళ్లి, బాళ్లి నుడిసెలను తినభేటి చేసి, జీవితి పద్ధతులను తెలుసుకొన్నారు. ఆదిమ జాతులకు మంచి గృహవసతి కల్పించుటకు ఏయే చర్యలు తీసుకొన్నదీ, శ్రీ దత్తార్, శ్రీయుతులు పన్నెలగంటి రాఘవయ్య, ఎన్. వెంకట్రావు జిల్లా పంచాయితీ అధికారి శ్రీ ధూతిరాజేశ్వరరావుగారలను అడిగి తెలుసుకొన్నారు.

ఏకాదుల సభిలో శ్రీ దత్తార్ ప్రసంగిస్తు "ఏకాదు లికమీదట పెరిగి జాతులుగా పరిగణింపబడరని క్రిమినల్ ట్రైబ్సు చట్టం రద్దు చేసి బంధవిముక్తి కల్పించడమైనదని చెప్పారు.

పాకివారి కాలనీ, చెంచుకాలనీ చూచిన తిర్వాతి జాగర్ల మూడి వెళ్లారు.

జాగర్లమూడిలో శ్రీ దత్తార్ కు గ్రామస్థులు మేళతాళములతో స్వాగతమిచ్చి వీధులగుండా ఊరేగించి సభాస్థలికి తోడ్కొని వెళ్ళారు. సభకు శ్రీ కలూరి చంద్రమౌళిగారు అధ్యక్షతవహించారు. జనం చాలామంది సభిలో పాల్గొన్నారు. గ్రామపంచాయితీ బోర్డువారు స్వాగతపత్రం సమర్పించారు.

శ్రీ చంద్రమౌళిగారు, మంత్రిగారికి స్వాగతమిస్తు, కాంగ్రెసు ప్రభుత్వాల హయాములో, షెడ్యూల్డు తరగతుల, జాతుల ప్రజల పరిస్థితులు, గాంధీ ఆదర్శాల కనుగుణంగా, బాగుపడగలవని ఆశిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ, హరిజనోద్ధరణకు కోటన్నరరూపాలు ప్రత్యేకించి, లోగడ మద్రాసు ప్రభుత్వం చేసిన కృషిని వివరించారు.

ఆంధ్రరాష్ట్రం విషయం ప్రస్తావిస్తూ కొన్ని తెలుగు ప్రాంతాలు మనకు దక్కకుండా పోయినవని, ప్రజలలో, అసంతృప్తి, ఆగ్రహము ప్రబలుట కోదనీయమని ఈ వివాదాన్ని, విశేషాధికార సంఘానికి వదలి, ఆ సంఘ తీర్పుకు బద్ధులై ఉండాలని గోపాలరెడ్డిగారు సలహా యిచ్చారు.

స్వల్ప విషయాలపై వివాదపడక విశాల దృక్పథాన్ని అలవరచుకొని రాష్ట్రాభివృద్ధికి శ్రీ దత్తార్ పంచాయితీబోర్డు స్వాగతపత్రానికి సమాధానం చెబుతూ, సహజ సంపదను సద్వినియోగం చేసుకొని, ఆంధ్రరాష్ట్రం భాగ్యవంతంగా కాగలదని ఆశిస్తున్నానని అన్నారు.

తెనాలిలో స్వయంగా చూచిన దాన్ని బట్టి, షెడ్యూల్డుజాతుల తలితి పరిస్థితి చాలా దుర్భరంగా ఉన్నట్లు తెలుసుకొన్నాను మానవులు ఉండడానికి తగని గుడిసెలు అని పిలువబడే వాటిలో అతిహీనంగా బతుకుతున్నారు ఈ జాతులను ఉద్ధరించి, వాళ్లనూడా మనలాగే బ్రతుకు గలిగేటట్లు చేయుటకు తగినవారూ, భారత రిపబ్లిక్ రాజ్యాంగంలో పేర్కొన్న ఆశయం సాధింపలేక పోయినట్లే" అని శ్రీ దత్తార్ అన్నారు.

రఘురామయ్యగారిని పార్లమెంటుకు ఎన్నుకొన్నందుకు తెనాలి నియోజకవర్గ ప్రజలను అభినందించారు. రఘురామయ్యగారు, ఒక్క తమ నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు విషయంలో నే గాక ఆంధ్రరాష్ట్ర ప్రజలయావన్మంది శ్రేయస్సుకు, అర్థించి శ్రద్ధతో కృషి చేస్తున్నారని, శ్రీ దత్తార్ శ్లాఘించారు.

సభా అనంతరం, శ్రీ దత్తార్ పంగం జాగర్లమూడిలో వి హరిజన కాలనీ, సందర్శించి, అక్కడ ఆలపాటి వెంకట్రామయ్యగారి అధ్యక్షతన జరిగిన సభిలో ప్రసంగించారు.

మంత్రిగారి గౌరవార్థం కొత్తరఘురామయ్యగారు విందు యిచ్చారు. శ్రీ దత్తార్ యిక్కడినుండి గుంటూరు వెళ్ళారు.

భద్రాచలమునకు శ్రీ దత్తార్ రాక

షెడ్యూల్డు జాతుల స్థితి గతుల పరిశీలన

భద్రాచలం, జనవరి 6: భారత ప్రభుత్వ హోం శాఖా మంత్రి శ్రీ బి. యన్. దత్తార్, నిన్న సాయంకాలం యిక్కడికి వచ్చారు. గోదావరి రేవువద్ద శ్రీయుతులు ఇ. రామకృష్ణయ్య పంతులు, డి. ఎస్. మండపాటి, టి. పద్మనాభి రావు, బి. జి. శాస్త్రి ప్రభృతులు అధికారి, అనధికారి సభ్యులు స్వాగతమిచ్చారు. శ్రీ దత్తార్ వెంట పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు వెంకట స్వామినాయుడు, ఖమ్మంజిల్లా కలెక్టరు పి. గోదావరి జిల్లా పోలీసు సూపరింటెండెంటు పాల్గొనుగారలు వచ్చారు.

పుసులూరి కోదండరామయ్యగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభిలో శ్రీ దత్తార్ ఉపన్యసిస్తూ యీ ప్రాంతంలో ప్రజలు చాలా ఉత్సాహంగా ఉండడం చాలా సంతోషమని అన్నారు.

800 సం॥ భద్రాద్రి రామాలయంలో హరిజనులకొరకే, అదితరమతిముల వారికి గూడా ప్రవేశం కల్పిస్తుండడం ముదావహమని అన్నారు. భక్తరామదాసు శ్రీ రామదాసు నిర్మించిన యీ ఆలయాన్ని సందర్శించుచుగలగడం మహాభాగ్యంగా భావిస్తున్నానని అన్నారు.

షెడ్యూల్డు జాతుల ఉద్ధరణ విషయం ప్రసావిస్తు, భారత ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి నిమిత్తం ఏటా 190 లక్షలు రూ॥ ప్రత్యేకిస్తున్నారని, యీ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి అవసరం గురించి రాష్ట్ర ప్రభుత్వం పంపుతుకంగా వివరాలను తెలియజేయాలని త్వరలో కేంద్రాకాలేల్కర్ వాయకత్వాన షెడ్యూల్డు జాతుల స్థితిగతుల విచారణ సంఘం యీ ప్రాంతానికి రానున్నదని యీ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి జరిగిన విధానం వారికి వివరించాలని శ్రీ దత్తార్ చెప్పారు.

శ్రీ పుసులూరి కోదండరామయ్యగారు తమ ప్రసంగంలో, భద్రాచలమునకు కొత్తగూడెంనుండి సరాసరి రైలుమార్గం వేయించాలని జిల్లాముఖ్యపట్టణమైన కాకినాడనుంచి మధ్యప్రదేశ్‌లోని చాందాకు రోడ్డు వేయించాలని కోరారు.

రామాలయం సూపరింటెండెంటు శ్రీ కొండపల్లి రామచంద్రరావు గారి వందనాలతో సభ ముగిసింది.

అంతర్జాతీయ శ్రీ దత్తార్ రామాలయము దర్శించారు. ఆలయ మర్యాదలతో మంత్రిగారికి స్వాగతమివ్వబడింది. ప్రత్యేకంగా పూజలు జరిపారు.

శ్రీ దత్తార్ పట్టణ న్యాయవాదుల సంఘ సభిలో ఉపన్యసించారు న్యాయవాదిసంఘంవారు, మంత్రిగారికి సమర్పించిన స్వాగతపత్రంలో 50 ఎల్లెక్రిక్ బ్రిటిషువారి హయాములో తియారు చేసిన ఏజెన్సీ నిబంధనలే యింకా అమలులో వున్నవని, ప్రస్తుత పరిస్థితుల కనుగుణంగా యీనిబంధనలను మార్చాలని, న్యాయకార్యనిర్వాహక శాఖలను విభజించాలని కోరారు.

కాకినాడనుంచి చాందాకు రోడ్డు వేయాలన్న కోర్కెను, శ్రీ దత్తార్ సమాధానం చెబుతూ, యీ రోడ్డు వేయడం అవసరమని, ఆంధ్ర ప్రభుత్వం సహేతుకంగా విరూపిస్తే, కేంద్రప్రభుత్వం చేతనైనంత సహాయము చేస్తుందని హామీఇచ్చారు.

నందికొండ ప్రాజెక్టు సమష్టి అంచనాలు

మాసం రోజులలో ప్లానింగ్ కమిషన్‌కు అందగలవట

మద్రాసు, జనవరి 7: ఆంధ్ర-హైదరాబాదు ప్రభుత్వాలు రెండూ ఒక నెలరోజులలోగా నందికొండను సూర్చి పానింగ్ కమిషను వారికి, భారత ప్రభుత్వంవారికి పంపిస్తే ప్రణాళికలు, అంచనాలు తియారుచేసి పంపగలరని ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలిస్తోంది. అనకట్ట ఎత్తుమీద సూర్చి, ఖర్చుల పంపకాన్ని సూర్చి గూడా ఉభయ రాష్ట్రప్రభుత్వాలవారు మంచిగా నే రాజీ మార్గాన్ని అవలంబించవచ్చునంటున్నారు. దీనికి రూ. 40 కోట్లు మాత్రమే అవుతుందని అంచనా వేశారు. ప్రథమ ఘటంలో 80 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి తుదకు 150 వేల కిలోవాట్లవరకు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అవకాశం ఉంటుందట. ఒక నీటి పారుదల-పాస్ వ్యవహారములే గాక అదినుంచీ విద్యుచ్ఛక్తి ప్రణాళికలనుగూడా దూరదృష్టితో యిప్పటినుంచి అగ్రతిపడవలెనని అనుభవజ్ఞులైన ఇంజనీర్లు అభిప్రాయపడుతున్నారు. ఆంధ్రరాష్ట్రానికి ఏడేండ్ల వరకు మాచ్‌ఖండు తుంగభద్ర ప్రాజెక్టుల విద్యుచ్ఛక్తి తృప్తికరంగా సరిపోతుందట తిర్వాతి అవసరాలకు నందికొండ ప్రాజెక్టుకు పరియోజన పథకాలు ఇప్పటినుంచీ రచించుకోవలసి ఉన్నదని అనుభవజ్ఞులైన ఇంజనీర్లు అభిప్రాయపడుతున్నారు.

నందికొండ ప్రాజెక్టు పని ప్రారంభించాలి

దర్శి తాలూకా నందికొండ ప్రాజెక్టు మహాసభ అభ్యర్థన

దర్శి, జనవరి 8: నదీ ప్రాజెక్టుల విషయంలో పంచవర్ష ప్రణాళిక రెండవ భాగం యీ సం॥ ఏప్రిల్ నుంచి అమలుకు రాగలదు. గనుక కృష్ణానదిపై కట్టవలసిన ప్రాజెక్టును నందికొండగా నిర్ణయించి కోసి, కోయినా, రీహాన్, చాంచిక ప్రాజెక్టులతో పాటు నందికొండను కూడ ప్రారంభించాలని ప్లానింగు కమిషను వారిని కోరుతూ నే డిచ్చట జరిగిన దర్శి తాలూకా నందికొండ ప్రాజెక్టు మహాసభలో తీర్మానించారు. డా॥ యం. ఎస్. స్వామి గారు అధ్యక్షత వహించారు. శ్రీ రావి పాటి మహానంద చౌదరిగారు సభను ప్రారంభిస్తూ నందికొండ ప్రాజెక్టు పందవర్ష ప్రణాళికలో చేర్చుటకు ఆంధ్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

శ్రీ కోటూరి కన్నయ్యగారు మాటాడుతూ యీ ప్రాజెక్టువల్ల లాభించగల ప్రాంతాల ప్రజలు అభివృద్ధి పన్నె వెలించుటకు సిద్ధముగానున్నారు. ఇకనైనా ఆంధ్ర ప్రభుత్వమువారు అశ్రద్ధ చేయక తమ కృషి చేయాలన్నారు శ్రీయుతులు తప్పం వెంకటస్వామి, వై. యిన్నయ్య గార్లు అధ్యక్షులు కూడ ప్రసంగించారు.

పిదప యీ సం॥ ఏప్రిల్ నుంచి నదీ ప్రాజెక్టుల విషయంలో పంచవర్ష ప్రణాళిక రెండవ భాగం అమలుకు వస్తున్నందున కృష్ణా నదిపై నిర్మించవలసినది నందికొండ ప్రాజెక్టుగా నిర్ణయించి కోసి, కోయినా, రీహాన్, చాంచిక ప్రాజెక్టుతో పాటు దీని నిర్మాణం గూడ ప్రారంభించాలనీ, యిట్టు జరగక పోయినయెడల ఆంధ్ర ప్రభుత్వం బాధ్యత వహించవలసి వస్తుంది గనుక యీ విషయమై రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ తీర్మానించారు.

మరికొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం వచ్చినది. స్వంతప్రభుత్వం ఏర్పడింది యిక మాకు అదిచేయలేదు యిదిచేయలేదు అనిరాజాజీపై ఫిర్యాదు చేయడానికి వీలేదు మీరాష్ట్రాన్ని మీరే అభివృద్ధిచేసు కోవాలి" అని దత్తార్ సలహాయిచ్చారు.

ఏజెన్సీప్రాంతాల స్పెషల్ ఆఫీసరు శ్రీ మలయప్పన్ ఏజెన్సీప్రాంతాల అభివృద్ధికై చేసిన శిఫార్సులవిషయం ప్రస్తావిస్తూ, ఆశిఫార్సుల ప్రకారం త్వరలో నే చర్యలు తీసుకోబడుతవని షెడ్యూల్డు ప్రాంతాల అభివృద్ధికి రాజ్యాంగసవరణలోని 275 (2) నిబంధనప్రకారం డబ్బు మంజూరుచేయబడుతుందని చెల్లడించారు

భద్రాచలం యాత్రద్వారత పుణ్యక్షేత్రాలలో ఒకటి, దాదాపు 70 వేల మంది భక్తులు వస్తుంటారు, క్షేత్రాన్ని అభివృద్ధిచేయడం అవసరమని శ్రీ దత్తార్ అన్నారు.

అతిర్వాతి శ్రీ దత్తార్ కోయవిద్యార్థుల హాస్టలు సందర్శించారు. కోయకాలనిర్నయత్వం విశీంచారు ఆ సిమ్మట స్థానికప్రభుత్వ ఉన్నతపాఠశాల సందర్శించారు అక్కడ సేతాఫలభాస్ బోసు బాలభిటుల విద్యావ పూర్వకవందనాన్ని స్వీకరించారు. బాలికలు త్యాగరాజ కృతులు గానం చేశారు.

సిమ్మట గవర్నమెంటు ఆస్పత్రి సందర్శించారు. డా॥ రఘునాథ్ గారు కోయబాళ్ళలో ప్రబలంగా ఉన్న యాస్‌వ్యాధి తన్నివారణవిధానంగురించి, వివరించారు.

మంత్రిగారు యీ ఉదయం యిక్కడినుంచి బయలుదేరి వెళ్లారు.

(స్వ. వి.)

ప్రభుత్వంస్వాధీనపర్చుకునే భూవసతి ప్రమాణం

హైదరాబాదు అసెంబ్లీ పరిశీలన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, జనవరి 6: ముఖ్యమంత్రి ప్రతిపాదించిన హైదరాబాదు కౌలుదారీ వ్యవసాయధామముల నివారణ బిల్లులోని రెండవ కౌజాను శ్రీ కొండా రెడ్డిగారు ప్రతిపాదించిన సవరణలోని "న్యాయమైన కోర్కె"ను ప్రభుత్వం అంగీకరించనందుకు నిరసనగా ప్రతిపక్ష సభ్యులు 61 మంది వేడు వాకౌట్ చేశారు. (అసెంబ్లీ బిల్లును ఆమోదించినట్లు నిన్న శే ప్రకటించడమైనది)

భూమి గరిష్ఠ ప్రమాణం (ప్రజల వసరాలకు స్వాధీన పరచుకున్నది) కుటుంబ కమతాలకు 4½ రెట్లనుంచి 8 రెట్ల వరకు తగ్గించి తితమా భూమిని ప్రభుత్వం 20 రెట్లు తిప్పు చెల్లించి (నష్ట పరిహారంతో) వశపరచుకోవాలనీ వీరి సవరణ సూచిస్తున్నది.

తమ న్యాయమైన సవరణ ప్రభుత్వం ఆమోదించ నందుకు తమ నిరసనగా వాకౌట్ చేసి ప్రజల ముందుకు రావడంకంటె మార్గాంతరం లేదన్నారు. వారివెంట యు. పి. పి సభ్యులు కూడ నిష్క్రమించారు.

కొద్దిసేపు అనంతరం తిరిగి తమ స్థానాలకువచ్చి తితమా కార్యకలాపాల్లో పాల్గొన్నారు చర్చ అనంతరం సభ వారు 34 వ క్లాజుతో ముఖ్యమంత్రి సవరణతో పాటు ఆమోదించారు.

క్లాజుకు సంబంధించినంతవరకు బాగా పాసుబడి, నిర్వహణయిని ఒక నోట కలిపివున్న భూమికి అన్యాయించాలని ముఖ్యమంత్రి సవరణ వివరిస్తున్నది. కుటుంబకమతంకు 8 రెటకు మాత్రమే తిగ్గించాలన్న అంకుశరావుగారి సవరణకు ప్రతికూలంగా 76 వోట్లు అనుకూలంగా 62 వోట్లు వచ్చాయి.

ముఖ్యమంత్రి సమాధానం

చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణరావుగారు యిలా అన్నారు

"ప్రభుత్వం స్వాధీన పరచుకొనే భూమికి నష్ట పరిహారం యిచ్చే విషయంలోను, యిచ్చే మొత్తం విషయంలోను కూడ ప్రభుత్వానికి, ప్రతిపక్ష సభ్యులకు అభిప్రాయ భేదాలున్నాయి. ప్రతిపక్ష నాయకులు అసలు పరిహారమే యివ్వక్కర్లేదన్నారు. కాని రాజ్యాంగంలో దానికి భిన్నంగా వుంది. స్వాధీన పరచుకున్న భూమికి పరిహారం యిచ్చి తీరాలిఅని వున్నది. పైగా యిది కేవలం యేదో ప్రేముకు బడివలె వుండక న్యాయంగా కూడా వుండాలి. శాస్త్రీయంగా స్వాధీనం చేసుకున్నా సరే, తత్కాలికంగా నిర్వహించుటకు స్వాధీనపరతుకున్నా సరే. భారత ప్రభుత్వ అటార్నీ జనరల్ అభిప్రాయాలు సభ్యులు గుర్తించుకోవాలి. పోలూరు కేసులో సుప్రీం కోర్టుతీర్పులను విజ్ఞప్తికి తెచ్చుకోవాలి. ప్రతిపక్షం వారి అభ్యంతరాలన్నీ విజ్ఞం కావు."

ప్రతిపక్షంవారి 10 సవరణలు వీగిపోయినవి. పిదప 85 వ క్లాజుపైచర్చ ప్రారంభించారు.

ఏ భూమిగాని శాశ్వతంగా అన్యాక్రాంతం చేయబడడం, కౌలుకీయబడటం, ఉప విభిజన చేయబడటం (ముక్కలు ముక్కలుగా అగువిధానం) జరుగరాదనీ, తుదిబిల్లుకు వ్యతి రేకంగా జరిగే ప్రతి అన్యాక్రాంతి ను బట్టి విలువ యేమీ ఉండదనీ యీ క్లాజు వివరిస్తున్నది ఎక్కడైనా అక్రమ విభాగాలు జరిగితే, చెల్లా చెదురుగా ముక్కలుగా యేర్పడటం జరగరాదు. గ్రామంలోని కొద్ది మంది భూఖామందులు రక్షితీ కౌలుదార్లు గాని అన్ని భాగాలను కలిపితే సగం కాగల వేర్వేరు భాగాలు కలిగివున్న గ్రామాలు గాని దరఖాస్తు పెట్టినట్లయితే గానీ లేదా ప్రభుత్వం తన ఇష్టం ప్రకారం గాని అట్టి విభాగాలను ఏకంచేసే పథకం ప్రకటిస్తుంది. ఈ యేకీకరణ విధానం వలన లభించిన భూమిపై ఆసాగుచేసే వ్యక్తి వెనుకటి భూమిపై బిలేసే హక్కులు కలిగి వుండగలడు" అని కూడా ఈ క్లాజులో పేర్కొనబడినది.

ప్రతిపక్షంవారు దీనికి సూచించిన సవరణలప్రకారం మొత్తం యీ క్లాజు తొలగించివేయాలని వున్నది క్లాజులోని నిబంధనలను వ్యతిరేకిస్తూ శ్రీ బి. డి. దేశపాండే, చిన్న చిన్న భూభాగాలు కలిపివేయడం ద్వారా గాని ముక్కలు ముక్కలు కావడాన్ని నిషేధించడం ద్వారాగాని పుత్పత్తి అధికం కాగలదని తాము విశ్వసించడం లేదన్నారు. దీనికి కారణం వ్యవసాయంలో అత్యంత ఆధునిక పరికరాలు ప్రజలు వుపయోగించడంలేదు అలా వుపయోగించినప్పుడు పెద్ద పెద్ద ఖండాలుగా వుండాలని కోరవచ్చు. భూమిని విభిజించుకొనే విషయమై యీ క్లాజుప్రకారం గ్రామంలో ప్రతి యింట్లో కూడ కలహాలు పెచ్చుపెరుగుతాయి. కనుక దీనివలన యింకా పుత్పత్తి తుంటు పడవచ్చు పేదరైతులకు నష్టం కలుగజేయడమే గాక కేవలం భూమిపై ఆజమాయిషీ చేసే స్వంతదారుల సంఖ్య కూడ పెరుగుతుంది కనుక యీ ఖండాల యేకీకరణ సమస్యను ప్రస్తుత పరిస్థితిలో త్వరగా పరిష్కరించడం శ్రేయస్కరం కాదు. స్వేచ్ఛగా తమ యిష్టం ప్రకారం యిలా యేకీకరణ చేసుకోదలిస్తే అభ్యంతరం లేదు. చిన్న ఖండాలుగా వుంటే పుత్పత్తి ఎక్కువ కాగలదని అనుభవరీత్యా తెలుస్తున్నది కనుక ధనికవాద వ్యవసాయ విధానం వెనుకటి పద్ధతి గుణగుణపడద్దని వారి సవరణ ఆమోదించమని ముఖ్యమంత్రిని కోరుచున్నాను" అని కూడ శ్రీ దేశపాండే తమ ప్రసంగంలో అన్నారు.

క్లాజును బలపరుస్తూ శ్రీ గోపాలరావుగారు దేశంలో పుత్పత్తి తగ్గడానికి కారణం చిన్నచిన్న ఖండాలుగా భూమి విభిజించబడి వుండడమే నన్నారు దీన్ని నిరోధించడానికి ప్రతి దేశంలో చర్యతీసుకుంటున్నారన్నారు. మన దేశంలో నే యీపద్ధతి ఎక్కువగా అమల్లో వున్నదని చెప్పారు ఇంతలో పథివారు ఫలహారాలకు లేచారు.

ప్రపంచశాంతి: ప్రధాని నెహ్రూ కృషి

కృష్ణ మీనన్ ప్రశంస

మదరాసు జనవరి 7: ప్రపంచంలో విభిన్నమైన శక్తుల మధ్య సామరస్యాన్ని శాంతిని నెలకొల్పదగిన అంశము ప్రధాని పండిత నెహ్రూ కలిగి యున్నారని నిన్న సాయంత్రం శ్రీ వి. కే. కృష్ణమీనన్ గారు మదరాసు కార్పొరేషన్ నొసగిన పౌర సన్మానము సందర్భంలో ప్రసంగిస్తూ చెప్పారు.

శ్రీ మీనన్ గారు రాగానే మేయరు శ్రీ బి. పరమేశ్వరన్ డిప్యూటీ మేయరు శ్రీ టి. వేణుగోపాలరావు, కమిషనరు శ్రీ వి. యస్. సుబ్బరాయన్ గార్లు వారికి స్వాగతి మొసగారు.

ఈ సభకు స్వీకరు శ్రీ కె. శివషణ్ముగం, పరిశ్రమలమంత్రి డా॥ యు. కృష్ణారావు, కౌన్సిలు అధ్యక్షుడు డా॥ పి. వి. చెరియన్ గార్లు కౌన్సిలర్లు హాజరైనారు.

మేయరు శ్రీ బి. పరమేశ్వరన్ గారు శ్రీ కృష్ణమీనన్ గారిని పుష్పమాలాలంకృతులు గావించి శ్రీ మీనన్ గారు తమ కృషివల్ల అంతర్జాతీయ మహాసభలలో భారతదేశం గౌరవ ప్రతిపత్తులను విశేషంగా వృద్ధిపరచగల్గి యున్నారని చెప్పారు

శ్రీ కృష్ణమీనన్ గారు మాటాడుతూ తాను, విదేశాలలో భారతదేశానికి శాంతి సేవ చేయగల్గుటకు ముఖ్యంగా గాంధీజీ పండిత నెహ్రూగార్ల పేరు ప్రతిష్ఠలే ముఖ్యకారణమని అన్నారు.

మలబారు కౌలుదారీ చట్టం

మద్రాసు అసెంబ్లీలో సాధారణ చర్చ సమాప్తి

మదరాసు, జనవరి 7: మదరాసు అసెంబ్లీలో యీ వారమలబారు కౌలుదారీబిల్లు పెలెక్టుకమిటీ నివేదికపై సాధారణ చర్చ పూర్తి అయింది. ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు యీ బిల్లు రైతులకు సహాయపడుటకు చిన్న చిన్న భూస్వాములకు అన్యాయం కలగకుండా చూచుటకు తుద్దేశింపబడి యున్నదనీ ప్రతిపక్షంవారు చేసిన విమర్శలు సవరణలను ప్రభుత్వానికి యింతవరకు న్యాయమనీ ఆదరణయోగ్యమనీ తిట్టుచున్నదో వాటిని ప్రభుత్వమే బిలు నందు సవరణల రూపంలో పొందుపరచగలదనీ అందుచేత ప్రతిపక్షంవారు బిల్లును అవసరముగా ఆలస్యం చేయుటకు ప్రయత్నించకుండా యీ సమావేశంలో నే ఆమోదించాలనీ కోరారు. వ్యాయశాఖామంత్రి శ్రీ కుట్టి కృష్ణన్ నాయరు సభ్యుల విమర్శలకు సమాధాన మిచ్చినమీదట ముధ్యాహ్నం 1.30 గంటలకు బిల్లు సాధారణ చర్చ పూర్తి అయింది. అంతిటికే పథి మరుసటిరోజు ఉదయం 9 గంటల వరకు వాయిదా వేయబడింది.

ఈ దినం అసెంబ్లీ సభకు పార్లమెంటు డిప్యూటిస్పీకరు శ్రీ యం. అనంతశయన అయ్యంగారు హాజరైనారు.

సోషల్ అండ్ కల్చరల్‌క్లబ్

పైసంఘం యాజమాన్యమున జనవరి 9 వ తేదీ సా॥ 6.30 గం. డా॥ బార్డ్విన్ (అమెరికా ప్రొఫెసరు) "సైనిక ఒప్పందాలు-ప్రపంచశాంతి" అనే విషయం గురించి ప్రసంగిస్తారు.

ఆదోని పట్టణ భారత సేవక సమాజము

ఆదోని, జనవరి 8: భారత సేవక సమాజ ఆధ్వర్యమున యీ దినం శ్రీ హేలహార్వి సీతారామరెడ్డిగారి అధ్యక్షతన సభ జరిగింది

శ్రీ వరదేంద్ర జీవర సత్యనారాయణగారు శ్రీమతి త్రిపురనేని సాధువమ్మగారు భారతసేవక సమాజము ఆశయములను వివరించారు.

తిరువాతి కుమారి ఎం. పంగోజిని, టి. జానకిబాయి, పుష్పవతి, పి. వీరాబాయమ్మ బాలికలు, పల్లాటి బాలచంద్రుని బిరుకథను జెప్పి శ్రోతలను ఆనందింప జేసినారు.

త్యాగరాజస్వామివారిపుత్సవాలు

భీమవరం, జనవరి 8: శ్రీ త్యాగరాజస్వామివారి పుత్సవాలు యీనెల 22 నుంచి 26 వరకు జరుగనున్నవి ఇచ్చట శ్రీ స్వామివారి ఆలయము నిర్మించబడిన సంగతి పాఠకులకు విదితమే. (స్వ. వి.)

కారెట్ 36 కెమేరాలలో ప్రశస్తమైనది

మీరు భరించగలధర



అనువయము, సైన్యమము వినియోగించి, అద్భుతమైన నమూనాతో తయారైన అగ్ఫా కారెట్ 36 కెమేరా మార్కెట్టులోనుంచండి. దీని రెన్సు అతి వేగముగా పనిచేయుచు దీనిని ఉపయోగించుట సులభము. క్లోజ్-అప్‌కొరకు శీఘ్ర గమనముగల దీనిలోని లెన్సర్, షట్టర్‌ను కలిపి, పరిమాణ జతను, నెలంబిలోనూ మార్చుచు తృప్తకూడలిలో ప్రతిబింబమును స్పష్టముగా చూడవచ్చును. అనువయమైనది, ఇతరులు ఈ కెమేరాను తాళక్కరముగా ఉపయోగించవచ్చును.

అగ్ఫా

Agfa కారెట్ 36

కంపర్ శరవైక అగ్ఫా కొలంగర్ 2.8/50 మి.మి కోటెడ్ లెన్సు.
సింక్రో-కాంపర్ షట్టరు కేంద్ర-స్పృశ్యమైనది. కాన్టాక్ట్ సింక్రోనైజ్డ్ రు. 655/-
బలరేటి అనువైన లెదర్ కేసు ..... రు. 45/-
అగ్ఫా కారెట్ ప్రోట్సు సీరిస్ కేసుతో సహా: సైజు 1. 40 మంచి 20 అం క్లోజప్‌లు ..... రు. 102/- సైజు 2. 28 మంచి 18 అం క్లోజప్‌లు ..... రు. 102/- (పరిశైన 35 మి మీ ఫిల్మ్‌తో 36 ఫోటోలు తీయవచ్చును.)

ప్రత్యేకమైన ఫోటోలు తీయుటకు ఉపకరించే అగ్ఫా బిసాపాన్ ఐ యన్ యన్ ఫిల్మ్ కూడ.

అందరు దుకాణములు దగ్గర అడగండి; అందుబాటులో రోల్ డెవిలాప్పర్లు:

అగ్ఫా ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డు మెయిల్ C P,
198 మహాత్మా గాంధీ రోడ్డు, బొంబాయి 1.
బ్రాంచీలు: న్యూ ఢిల్లీ — మద్రాసు — కలకత్తా.

TELUGU ACK-1A

ఆంధ్రరాష్ట్ర అర్చకాంగ్రెస్-సెంట్రల్ ఆఫీసు, తెనాలి

అందరులోని దేవాదాయ డివ్యూటీ కమిషనరుగారి వుత్తర్వుల ప్రకారం ఆంధ్రదేశంలోని అర్చకులు తమ యీనాం భూములను గురించి పరిష్కారం కాకుండా విల్చియున్న వ్యవహారములుగలవారంతా తమరాజీ పిటిషన్లను దాఖలు చేసుకొనుటకు ది 25-1-54 తేదీయే తుదివాయిదాగా నిర్ణయించబడినది గావున దరఖాస్తులు పై గడువులోపలనే తమ రాజీ పిటిషన్లను యీనాం షీట్ రికార్డులు, సెట్లమెంటుతో సహా పై సంఘముద్వారా, విధిగా కమిషనరుగారి ఎదుట దాఖలుచేయవలెనని హెచ్చరించుచున్నాము. పై గడువు పిమ్మట రాజీ పిటిషన్లు అంగీకరింపబడవు గనుక తెలియవరచడమైనది ఇట్లు.

తెనాలి, 5-1-54 కిల్లగుంట సత్యనారాయణాచార్యులు, జాయింట్ సెక్రటరీ.



ఇదిగో! ఒక్కసారితోముకోటంతోనే

కాల్గేట్ డెంటల్ క్రీమ్

దంతక్షయాన్ని, దుర్వాసనను, కలిగించే క్రిములను పూర్తిగా తీసివ

WANTED
Bhavani Carpets, bags, wicks tapes, silk ribbons etc Supplied. Write to Jayalakshmi & Co, Komarapalayam (via) Bhavani (S. I.)

ప్రాథమిక కాజీసికోర్టు, మద్రాసు
దావా నెం 6592/1953
వాది:-పి. సుబ్బలక్ష్మియమ్మ
ప్రతివాది:-అప్పె అంజయ్య.

ప్రతివాది బాకీయిచ్చిన ప్రామిసరీ నోటు తేలుకు రు 1490/- కాబట్టి కోరుటకు వాది పైదావా దాఖలు చేసి వారంటీయు, పదిరు దావా 15-1-54 కి చీఫ్ జడ్జిగారి యెదుట విచారణ జరుగుదావేయబడినదనియు ప్రతివాదికి నోటీసు యివ్వడమైనది. వి. గణపతియ్య, వాది అడ్వకేటు.

చెందరు నోటీసు

విశాఖపట్నము పోర్టు.

"విశాఖపట్నము పోర్టులో దిగుమతి యగు సామగ్రిని పోర్టులోని నిర్దిష్ట స్థలములకు చేర్చుటకై కంట్రాక్టు".

(1) అనుభవజ్ఞులను, అంగీకరింపబడిన ఫోర్టుతో కల కంట్రాక్టుదారుల నుండి పైకంట్రాక్టుకు 16-8-1954 తేదితో దరఖాస్తులు ఒక సంవత్సరమునకు నిర్దిష్టధారములపై వ్రాయబడి, సీలు చేయబడిన టెండర్లు స్వీకరించబడును.

(2) టెండరు ఫారములు, మరియు మిగతా వివరములు రు. 5-0-0 (యు డి యూ పాయలు) వగదు చెల్లించి, "విశాఖపట్నము పోర్టు ట్రస్టు మరియు టెండెంటు" గారి పద్దుమీద పొందవచ్చును. పై చెల్లించిన సొమ్ము ఏ కారణమునను దరఖాస్తుదారునికి వాపసు చేయబడదు.

(3) టెండర్లు సీలు చేయబడి కవరుపట్నము పోర్టు అధికారులా తిగుమతి యగు సామగ్రిని నిర్దిష్ట స్థలములకు చేర్చుటకు టెండరు" అని కవరు పైన వ్రాసి పోర్టు ట్రస్టు మరియు టెండెంటు గారి విశాఖపట్నము రిజిష్టర్డు పోస్టుద్వారా పంపుట కాని లేక పోర్టు ఆఫీసులో నుంచబడిన టెండరు పెట్టెలో వేయుటగాని చేయవలయును. పదిరు టెండర్లు 8-2-1954 తేది బుధవారము మధ్యాహ్నము 12 గంటలవరకు స్వీకరించబడును. పైప్రకారమువచ్చిన టెండరు లన్నీ ఆ రోజు 12-30 గంటలకు టెండరు కమిటీ సభ్యులచే పదిరు నిర్దిష్ట కొలమునకు ఖుద్దుగా గాని వ్రాతిమూలకమైన అనుమతి Kol ఏజంట్ల ద్వారా గాని, హాజరగు టెండరు దారుల సమక్షమందు తెరువబడును.

(4) పైకంట్రాక్టుకు టెండరు చేయు వారు ప్రతిపాదనలతోగాను 1000-0-0 ల (వెయ్యిరూపాయల మాత్రము) వగదు రూపకమున "విశాఖపట్నము పోర్టు చీఫ్ ఇంజినీర్" వారికి చెల్లించి వారిచే పొందిన క్రమమున రసీదు పెంబరు, తేదీతో, టెండరులో వ్రాయుట గాని లేదా అవలరసీదు టెండరుతో జతపరచుట గాని చేయవలయును. పై ప్రకారము రసీదు జతపర్చక పోయినా, రసీదు వివరములు టెండరులో ఇవ్వబడి పోయినను, అట్టి టెండర్లు తిరస్కరించబడవు. టెండరు త్రోసివేయబడిన వారి ప్రతిపాదనలు అయా టెండరుదారులకు 30 రోజులలోగా వాపసు చేయబడును. టెండరు మంజూరు కాబడిన వారి ధరావత్తు మొత్తము, వారు కంట్రాక్టుకు చెల్లించవలసిన "సెక్యూరిటీ" మంజూరులో జమ కట్టబడును.

(5) టెండరు మంజూరు కాబడిన కంట్రాక్టరు 16-8-1954 తేది నుండి పని ప్రారంభించవలెను.

(6) టెండర్లు ఆమోదించుటలో పూర్తి హక్కులు పోర్టు యాజమాన్యమునకు కలవు కనీసపు టెండరు గాని ఏ ఇతరమైన టెండరు గాని ఏ కారణము తెలుపక పోవ ఆమోదించు హక్కు పోర్టు యాజమాన్యమునకు కలదు.

పోర్టు ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు, 5-1-1954. విశాఖపట్నము పోర్టు

మదర్సనం & సత్యనారాయణ మూర్తి లిమిటెడ్,

మేనేజింగు ఏజెంట్లు
ది ఈస్ట్ కోస్ట్ ఫుడ్ ప్రొడక్ట్ లిమిటెడ్
99, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

మెస్సర్సు మదర్సనం & సత్యనారాయణమూర్తి లిమిటెడ్ కంపెనీయొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లలో పెంబరను మెస్సర్సు బాయీ జేషన్ & కంపెనీ లిమిటెడ్, తరఫున శ్రీ డి. ఆర్. కాట్కుగారిస్థానే శ్రీ బి. స్టర్న్ వెల్ గారిని జామినీ డైరెక్టర్లలో ఒకరివిగా నియమించుటకు కేంద్ర ప్రభుత్వమువారి అనుమతియనై ఇండియన్ కంపెనీల ఆక్టు, సెక్షన్ 287-బి (4) ప్రకారం జరిపాస్తు చేయబడినదనియందు వెంట పైకంపెనీ వాటాదారులందరికిన్నీ యీ ప్రకటన ద్వారా నోటీసు యివ్వబడినది.

సుదర్శనం & సత్యనారాయణ మూర్తి లిమిటెడ్‌కుగాను
మద్రాసు. 3-1-1954. } (sd) A MOCH, డైరెక్టరు.

చిత్తరంజన్‌లో తయారైన సూరవ ఇంజను

దేశబంధుదాస్‌సతి అధ్యక్షతను ఉత్సవం

చిత్తరంజన్, జనవరి 6 చిత్తరంజన్‌లో కొత్తగా మోటివ్ (రైలు ఇంజన్‌లు) కర్మాగారంలో తయారైన సూరవ ఇంజన్‌ను నేడు పనిలో ప్రవేశపెట్టారు యీ సందర్భంలో జరిగిన ఉత్సవానికి దేశబంధు చిత్తరంజన్ దాసుగారి పతి శ్రీమతి బసంతిదేవి అధ్యక్షత వహించారు.

ఈ ఉత్సవాన్ని చూడ్డానికి లక్షలాది జనం వచ్చారు రైల్వే మంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి, వివిధ రైల్వేల మేనేజరు, రైల్వేబోర్డు సభ్యులు, కర్మాగారంలో పనిచేసున్నవారు ఈ ఇంజన్‌ను నిర్మించినవారు, అంతా హాజరైనారు షెడ్‌లోవున్న యీ ఇంజన్‌ను రైల్వే మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పరిశీలించుకు వచ్చారు. పశ్చిమ బెంగాలు ముఖ్య మంత్రి పుట్టేపేట్ మీదమాంసంగన్నారు. శ్రీమతి బసంతిదేవి ఇంజన్ మీద వున్న "చిత్తరంజన్ 100" అన్న అక్షరాలను ఆవిష్కరించారు

ఈ ఉత్సవ సందర్భంలో మాటాడుతూ, రైల్వేమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి ఈ కర్మాగారంలో 100 ఇంజనులు తయారు చేసిన కార్మికులను, ఇతర ఉద్యోగులను మెచ్చుకున్నారు ఈ కర్మాగారంలో బాలురకు 52 ఇంజనులు నిర్మించాలని మనం గురిపెట్టుకొన్నాం. అయితే, అనుకున్నిమించి నిర్మించాం. బాలురు 54 ఇంజన్ చొప్పున నిర్మించడం మహా ఘనకార్యం అందులో సందేహం ఏమీ లేదు అన్నారు

ఇండియాలో విదేశీ పరిపాలన పోతున్న కొద్దీ, మనం ఇటువంటి పనులు నిర్వహించే వీలు లేకపోయింది కాని ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. మనం ఇప్పుడు స్వతంత్రులం. అందువల్ల ఇట్ట బ్రహ్మాండమైన కార్యక్రమాలను నిర్వహించ గల్గుతున్నాం. ఈ రెండు సంవత్సరాల్లో రైల్వే కర్మాగారాలలో జరిగిన పనిని మాపై, మన కార్మికులు కష్టపడి పని చేస్తున్నారని బాగా రుజువౌతుంది అయితే ఇంతమాత్రంతో తృప్తిపడి లాభంలేదు, ఇంకా గట్టిగా పని చేయాలి.

ఇప్పుడు మన దేశంలో వివిధ కర్మాగారాల్లోను పాలకు 150 ఇంజను, 50 బిడి బాయిలర్లు నిర్మిస్తున్నాము. ఈలక్ష్యం చాలదు పాలకు 400 ఇంజనన్నా మనం సృష్టి చెయ్యాలి. ఈమధ్య మనదేశం పెచ్చుపెరుగుతున్న ఇనుపరులు చిత్తరంజన్ లో జరుగుతున్న పని చూచి చాలా మెచ్చుకున్నారు. అయితే పాలకు 11 ఇంజనన్నా నిర్మాణం అయ్యేటట్టు చూడాలని, ఈకర్మాగారంలో పని చేస్తున్న జనం అంతా మాత్రం పనికి పరిపూర్ణత రావలసి ఇచ్చారు.

అయితే మనం ఈఇంజనను ఇంకా విదేశాలనుంచి తెప్పిస్తున్నాము. ఈ పద్ధతిని చాలామంది విమర్శిస్తున్నారు ఇండియా ఎక్కువగా ఇంజనను ఉత్పత్తి చేయవచ్చని, విదేశాలనుంచి తెప్పించడం ఎందుకని అంటున్నారు ఈలవడం ఉపయోగం లేదని అనటం కాదు. కనియుద్ధంవల్ల, వేరే విధిజనవల్ల వచ్చిన మార్పులను వీరు మరిచిపోతున్నారు. ఆదీకాక పూర్వపు ఇంజన్లన్నీ పాతబడిపోయినాయి. కెడిపోయినాయి. అందులో చాలా పనిచేయడంలేదు. త్వరగా ఇంజను అమిరితేనేగాని బండి నడవదు. అందువల్ల ఇట్లా తెప్పిస్తున్నాం. ఈ ఇంజన నిర్మాణాన్ని పెంచుతున్నాం. ఇప్పుడు మనకు 14 వేల బాగను కావాలి వీటిని విదేశాల నుంచి తెప్పిస్తామని అదిలో రైల్వే బోర్డువారు అలోచన చేస్తారు. విదేశ పరిపాలనలో వుండివున్నందువల్ల, మన దేశంవారు ఇది తయారు చేయగలరు అన్న తక్కువభావంతో చేసిన పని అది అయితే క్రమేణా వీరు కళ్లు తెరిచి, దేశంలోగూడా వీటిని తయారుచేసేవారు వున్నారని గ్రహించి, దేశంలో నే ఇప్పుడు వాటినిర్మాణానికి ఆర్డర్లు ఇచ్చారు అందుకు సంతోషం

ఈ పథకం పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి డా॥ బి. సి రాయ్, గవర్నర్ డా॥ హెచ్. సి. ముఖర్జీ ప్రభృతులుగూడా మాట్లాడారు.

కెనడానుంచి 120 ఇంజన్ల సప్లయి

న్యూఢిల్లీ, జనవరి 6. కొలంబో పథకం క్రింద చేసే సహాయంగా కెనడా ఇండియాకు 120 రైలు ఇంజను సప్లయి చేయడానికి అంగీకరించింది.

ఈ ఇంజనకు ఆర్డరు ఇచ్చిన రోజు మొదలు పది నెలలు గడిచిన అవంతరంనుంచి నెలకు అరు ఇంజనను కెనడావారు మనకు సప్లయి చేస్తారు అక్టూబరియాలో వున్న కెనడియన్‌లో కొమోటివ్ కంపెనీ వారికి ఈ ఆర్డరు ఇస్తారు.

ఈ ఇంజనను పుచ్చుకొని భారతి రైల్వే శాఖవారు వాటి ఖరీదు డబ్బును ఒక విధిగా ఏర్పాటుచేసి అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం కొరకు వినియోగిస్తారు వీటని ఎట్లా వినియోగించాలో భారతి ప్రభుత్వం వారన్నూ, కెనడా ప్రభుత్వం వారన్నూ కలిసి ఆలోచించి ఒక నిర్ణయం చేస్తారు.

వరద ప్రాంతాలలోని చేనేత పనివారికి చేసిన సహాయ వివరణ

కర్నూలు, జనవరి 6: గోదావరి వరదల మూలంగా 761 చేనేత పనివారల ఇళ్లు కూలిపోవటం జరిగిందనీ, మొత్తం 2 లక్షలు రూపాయలు నష్టం జరిగిందని అంచనా వేశారనీ రెవెన్యూ మంత్రి కోటిరెడ్డిగారు శాసన సభలో ప్రకటించారు కోటయ్యగారికి చెప్పారు 92 350 రూపాయల విలువగల దాదాపు 1850 మగ్గాలు వరదలవల్ల నష్టపడ్డవనీ, 588 రూపాయల విలువగల చేనేతబట్ట పాడైనదనీ అన్నారు.

ప్రతిఒక్క నష్టపడిన మగ్గానికి పాతిక చొప్పున కుటుంబానికి రెండు మగ్గాలకు మించకుండా మొత్తం 21775 రూపాయలు 847 మందికి ఇవ్వటం జరిగిందనీ, వరదవల్ల గుడిసెలు కొయిన వారికి ఒక్కొక్కరికి 80 రూపాయలు, భిక్షంతులు నష్టపడ్డవారికి వెయ్యి వరకూ అప్పులు ఇవ్వటం జరిగిందని అన్నారు. ఆంధ్ర చేనేత పనివారల సహకార సంఘం నష్టపడినవారి సహాయార్థం పదివేలు మంజూరు చేసిందనీ మంత్రిగారన్నారు.

ప్లానింగ్ చేనేతపనివారల సంఘాల నిధి మురిగిపోయిన చేనేతబట్టలను కొనటానికి గాను ఆంధ్ర చేనేత కాంగ్రెసు అప్పును మంజూరుచేసే విషయం ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోందని మంత్రి పట్టాభి రామారావుగారు శాసనసభ్యులకు చెప్పారు.

దేశంలోనూ, విదేశాలలోనూ చేనేత బట్టల అమ్మకానికి మార్కెట్ సమకూర్చటం ఒక పెద్ద సమస్యగా తయారైందన్నారు.

విదేశాలలో వాణిజ్య ప్రయోజనాలకు వియమించటానికి, పెక్కుచోట్ల అమ్మకం ఎంపోరియమ్‌లు నెలకొల్పటానికి భారతి ప్రభుత్వం ఒక స్కీమును మంజూరు చేసిందనీ, అఖిల భారతి చేనేత బోర్డువారు కేంద్ర మార్కెటింగ్ సంస్థను మద్రాసులో నెలకొల్పారనీ, దీనికి తోడుగా అఖిల భారతి చేనేత పారిశ్రామిక వారాన్ని దేశవ్యాప్తంగా జరిపి, పరిశ్రమకు ఇతోధిక ప్రోత్సాహం ఇవ్వటానికి కృషి చేస్తోందనీ అన్నారు.

కేంద్రప్రభుత్వం మంజూరుచేసిన సొమ్మునుంచి చేనేతబట్టల అమ్మకానికి ప్రచారం చేయటానికి ఖర్చు చేయగా రాష్ట్ర ప్రభుత్వం తిలపోస్తున్నదన్నారు.

నిరుద్యోగులైన చేనేత పనివారల కష్టనష్టాల విషయంలో తగినదర్యాప్తుకు సి విషయం ప్రభుత్వం పరిశీలనలో ఉన్నదన్నారు.

చేనేత పనివారి గృహనిర్మాణానికి మూడు లక్షలు

కర్నూలు, జనవరి 6: విద్యా, పరిశ్రమల మంత్రి ఎస్. బి పి పట్టాభిరామారావుగారు శాసనసభలో ప్రగడ కోటయ్యగారి ప్రశ్నకు సమాధానంగా పంచవర్ష ప్రణాళికలో చేనేత పరిశ్రమాభివృద్ధికి పరిశ్రమ ప్రత్యేకించటం జరగలేదనీ, అయితే గృహనిర్మాణాలకు నిధి చేనేత సంఘాలకు మూడు లక్షలు అప్పుగా ఇచ్చుటకు ఏర్పాటు జరిగిందన్నారు. ఇంతవరకు 1.5 లక్షలు బాగ్లు చేనేతసహకార సంఘాలకు అందుకై మంజూరు చేయటం జరిగిందన్నారు.

ఇండియా ప్రభుత్వం 'సెస్సునిధి' నుంచి మంజూరుచేసే స్కీము ల లో రాష్ట్ర సహకార సంఘాల నిర్మాణం చేనేత బట్టల అమ్మకం, ప్రచారక విధానాలు, ప్లవయిటర్ మగాలు ఏర్పాటు, చేనేత బట్టల అమ్మకంపై రిబేటు ఇవ్వటం వంటివి ఉంటవన్నారు. ఏయే స్కీములకు ఎంత కేటాయించటమూ అనే విషయంలో అంతిమ నిర్ణయాలు జరగవలసిఉన్నాయి శాస్త్రీయక ప్రాతిపదికగా గ్రాంట్లు మంజూరు చేయటం జరిగిందన్నారు

చేనేత సహకారసంఘాలు

కర్నూలు, జనవరి 7: ప్రాథమిక చేనేత సహకారసంఘాలవల్ల మొత్తం రాష్ట్ర ప్రభుత్వానికి 1952-53 సంవత్సరంలో రు. 32,16,000 నష్టం వాటిలిందని మంత్రి పంజేపయ్యగారు ఒక ప్రశ్నకు ప్రగడ కోటయ్యగారికి చెప్పారు.

నిరుడు 1202628 రూపాయిలు నష్టం వచ్చిందనీ, 1952 53లో ఆడిట్ ఫీజు 28186 రూపాయిలు అయిందనీ అన్నారు. సహకార సంఘాల రిజిస్ట్రార్ నివేదిక రాగానే ఆడిట్ ఫీజు తొలగింపు ప్రశ్నను ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు.

ఈ విషయమై అవిభక్త మద్రాసు రాష్ట్ర రిజిస్ట్రార్ ఒక నివేదికను అందజేశారనీ, అయితే ఆంధ్ర రిజిస్ట్రార్ మరో కొత్త నివేదికను అందజేయనున్నామన్నారు.

కోటయ్యగారు మరో ప్రశ్నకు సమాధానంగా మంత్రి తిమ్మారెడ్డిగారు ఈ ఏటికి చేనేతపనివారలను అప్పు, ఇళ్లు, వృత్తిపన్నులనుంచి మినహాయించనుని ప్లానింగు సంస్థలకు సలహా ఇచ్చామనీ, ప్రస్తుత ఆర్థికదుస్థితిని తొలగించటానికి ఈ ఏర్పాటు చేశామన్నారు.

మధ్యపెన్నా స్కీము అమలుకు మూడుకోట్లు

కర్నూలు, జనవరి 6. డిప్యూటీ ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు శాసన సభలో పంచా వారాయణప్పగారి ప్రశ్నకు సమాధానంగా మధ్యపెన్నార్ స్కీముకు సంబంధించిన ప్లానులు, ఎస్టిమేట్లు తయారై పరిశీలనలో ఉన్నవన్నారు.

ఈ స్కీముకు మొత్తం మూడుకోట్ల రూపాయలు ఖర్చుఅవుతుందని అంచనా వేయబడింది, ఎప్పుడు స్కీము అమలుజరపబడేదీ చెప్పలేమనీ, పూర్తి అయితే ఒకపంటకంతే అరువేల ఎకరాలకూ, రెండు పంటలకంతే రెండు వేల ఎకరాలకూ ఈ స్కీము ఉపయోగిస్తుందనీ చెప్పారు.

బావుల అప్పుల చెల్లింపులు

ప్రభుత్వానికి శాసన సభ్యుని సూచన

కర్నూలు, జనవరి 4. గడువులో నిర్మించిన నిర్మించక పోయిన మొత్తంమీద నిర్మాణం పూర్తి కేసిన రైతులకు మొత్తాలను బడీతో చెల్లించాలనే నిబంధనలుండి మిగిలాయి చాలనీ బావులను త్రివ్వని రైతులనుండి అందు నిమిత్తం ఇచ్చిన మొత్తమును బడితో కూడ కులభి వాయిదాల మీద వసూలు చేయాలనీ కోరుతూ శ్రీ వి. గంగయ్యనాయుడు యం. యల్. ఎ రెవెన్యూ మంత్రికి ఒక విజ్ఞప్తిని సమర్పించారు. (వ్య. వి)

మంత్రులకు రాష్ట్ర నిర్మాణ కార్యకర్తల విజ్ఞప్తి

కర్నూలు, జనవరి 4. ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ కార్యకర్తల సంఘం అధ్యక్షుడు శ్రీ మాదే బారాయణరావు, కార్యదర్శి శ్రీ వి. వీరబ్రహ్మం కార్యవర్గ సభ్యులు శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య అలూరి లక్ష్మీనారాయణ రాయుడు గంగయ్య, ఎర్నేని సుబ్రహ్మణ్యం ఆర్. కె రామలింగారెడ్డి ఈనెల 3 తేదీన చేసిన తీర్మానములను విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు, న్యాయమంత్రి శ్రీ గౌతు లచ్చన్న, పౌరసరఫరాల మంత్రి శ్రీ డి. సంజీవయ్య, రెవిన్యూ మంత్రి శ్రీ కె కోటిరెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథంగార్లకు ఎకగ్రీవపర్చారు.

శ్రీ లచ్చన్న గారి ఇంట్లో బస చేస్తున్న శ్రీయస్ జి. రంగారావుగారితో తీర్మానములు గురించి చర్చించారు.

భారత కమ్యూనిస్టులకు మాస్కో ధనసహాయం

అమెరికన్ పత్రికలో చెస్టర్ బౌల్స్ వ్యాసం

న్యూయార్కు, జనవరి 6: ఇండియాలో కమ్యూనిస్టులు మాస్కో నుంచి వచ్చే ఆదేశాలను పాలించడమే గాక, మాస్కో ఉత్తర్వుల కోసం ఎదురు చూస్తూ కూర్చు వేరకం అని, అక్కడినుండి ఈ ఇండియన్ కమ్యూనిస్టులకు ధనసహాయం అవ్వడం గూడా జరుగుతూ వుంటాయని, ఆ సహాయం అనేక విధాలుగా వస్తూవుంటుందని పూర్వం ఇండియాలో అమెరికా రాయబారిగా పనిచేసి వచ్చిన చెస్టర్ బౌల్స్ హార్పర్స్ మేగజైన్‌లో ఒక వ్యాసం వ్రాస్తూ అందులో వ్యక్తం చేశారు.

ఇండియన్ కమ్యూనిస్టులు ఏమీ లేదు. వారు మాస్కో సంగీతం వాయిస్తూవుంటే వారికి అనుగుణంగా గంతులు వేస్తూ వుంటారు అన్నారు. మాస్కో నుంచి, చైనా నుంచి వీరికి ఎల్లు డబ్బు అందుతూ వుండేది వివరిస్తూ, ఇండియాకు ఈ దేశాలనుంచి పుస్తకాలు చేవార్నగా దిగుమతి అవుతాయి. వాటిని అమ్ముకొని ఈ ఇండియాలో కమ్యూనిస్టుపార్టీ డబ్బు చేసుకుంటుంది అనిఅయన వ్యక్తం చేశారు.

ఇండియా కమ్యూనిస్టుపార్టీ వీరి వాళ్లే పార్టీగాని, కిసాన్ పార్టీగాని కాదు. అది బాగా చదువుకున్నవాళ్ళనీ, ధనవంతులైనవాళ్ళనీ, విద్యావంతులైనవాళ్ళనీ, వారిపార్టీ ఇందులో చాలా మంది ఉన్నారు. మటూ దారిద్ర్యం వుండటం చూచి ధనవంతులయినవారు ఈ పార్టీలో చేరుతున్నారు. ఈ పార్టీలో ఆడవాళ్ల సంఖ్య ఎక్కువ పొంగ ప్రదాయ పద్ధతిగా వుండటం ఇవ్వం తెలిసిన్నీ, పురుష సంబంధాలను గురించి దేశంలో వున్న కట్టుబాటువల్ల ఇబ్బంది వున్నట్లు భావించినట్టివన్నీ స్త్రీలు ఈ పార్టీలో ఎక్కువగా చేరి ఇండియాలో తక్కిన పార్టీల్లోకంటే, ఈపార్టీలో వీరి జనాభా ఎక్కువగా కన్పిస్తుంది.

"టుడే" పార్టీ సభ్యుల అరెస్టుకు ఉత్తర్వు

టెహరాన్, జనవరి 6: టెహరాన్ మిలిటరీ గవర్నరు నేడు కమ్యూనిస్టుల "టుడే" పార్టీ తేలుకు సభ్యులు 50 మందిని అరెస్టుచేయవలసిందిగా ఉత్తరువు చేశాడు.

క్రీడారంగం

మద్రాసు-సిల్వర్ జూబిలీ క్రికెట్ పోటీ

మద్రాసు, జనవరి 8: సిల్వర్ జూబిలీ క్రికెట్ జట్టుకూ, మద్రాసు రాష్ట్ర క్రికెట్ సంఘం జట్టుకూ పోడిక్కడ కార్పొరేషన్ స్టేడియంలో మూడు రోజుల పాటే ప్రారంభమైంది సిల్వర్ జూబిలీ కామన్వెల్త్‌జట్టు బాటింగును ప్రారంభించి లంచివేళకు 118 పరుగులకు 4 వికెట్లను పోగొట్టుకున్నది.

కామన్వెల్త్ మొదటి ఇన్నింగ్స్-మ్యూర్ మరో (మురుగేశ్) 22, గిబ్ (అల్వా) 7, ఎడ్రిస్ (అల్వా) 35, మార్టిల్ (కాచ్ కృపాల్ సింగ్, బౌల్డు మురుగేశ్) 0, బాట్రిక్స్ (అవుటు కాలేదు) 44, ఎస్ట్రటాలర్, మొత్తం 118.

మద్రాసు - గోపీనాథ్, బి. పి అల్వా, కన్నయ్యరావు, కృపాల్ సింగ్, సూర్యనారాయణ, వేలు, మురుగేశ్, చక్రవర్తి, వైద్యనాథన్, బాలకృష్ణస్వామిసుందర్, పన్నెండోవాడు— ఆర్. ఎస్ అల్వా

వెల్లటూరు చతురంగం పోటీలు

మద్రాసు, జనవరి 7: గుంటూరు జిల్లా వెల్లటూరులో జాతీయ చతురంగం అసోసియేషన్ ఆధ్వర్యాన 18 వ తేదీ నుంచి ఓపెన్ చతురంగం పోటీలు జరుగుతవి. పాల్గొనేవారికి భోజన వసతులు ఇవ్వబడతవి. దరఖాస్తులను శ్రీ మల్లాది వెంకటప్పయ్యశెట్టి, వెల్లటూరు (వయా) తెనాలి అనే చిరునామాకు దరఖాస్తులు పంపుకోవాలి

ఆంధ్ర వ్యాయామ కళాశాల

ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నడపాలని విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 6: విజయవాడ ఆంధ్ర వ్యాయామ కళాశాలను ప్రభుత్వం నడపాలని కోరుతూ కళాశాల పాలకవర్గంవారు ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది అందుమీదట ఈ కళాశాల నిర్వహణకు పోలీసా ఎంతకు ఖర్చు అవుతుందో లెక్కలు తయారు చేయవలసిందిగా అధికారులు కళాశాలవారిని అడిగినట్లు తెలుస్తున్నది.

అంధ్ర దేశంలో వ్యాయామ శిక్షణను తయారుచేసే కళాశాల యిదొక్కటే. దీనిని రెండు సంవత్సరముల క్రితం ఒక పాలకవర్గం ఆశ్చర్యంలో దండాలతో ప్రారంభింపబడి నిర్వహింపబడుతున్నది. విధులు సరిగా లేవనుచు కళాశాల నిర్వహణను పాలకవర్గంవారు అతిక్రమంగా భావించి, ప్రభుత్వాన్ని కళాశాలను స్వాధీనం చేసుకోవలసినదిగా యీ మధ్యను విజ్ఞప్తులు పంపుతున్నారన్న విషయం పాఠకులకు విదితమే

ప్రతి 250 మంది విద్యార్థులకు ఒక శిక్షకుడు చొప్పున ఆంధ్రదేశంలోని పాఠశాలలలో ఇప్పటికు దాదాపు 700 మంది వ్యాయామ శిక్షకులు కావాల్సి వున్నారు.

ఆంధ్రా బాడ్మింటన్ ఎసోసియేషన్

తెనాలి, జనవరి 6: ఆంధ్ర స్టేట్ బాడ్మింటన్ అసోసియేషన్ యొక్క అడ్-హాక్ కమిటీ సమావేశం 15-1-54 న మధ్యాహ్నము 12 గంటలకు కృష్ణాజిల్లా గుడివాడలో జరుగును ఆ సమావేశమునకు సభ్యులెల్లరు హాజరుకా ప్రార్థన సభ్యులకు వ్యక్తిగతముగా కూడా నోటీసులు అందచేయబడును. కార్యక్రమము (1) ముసాయిదా పట్టము ఆమోదించుట, (2) కార్యవర్గసభ్యులను ఎన్నుకొనుట (3) తదితర ముఖ్యవిషయములు." అని శ్రీ వి. వెంకట ప్రభుల సీతారాములు శాస్త్రి గారు తెలియచేసినారు. (వ్య వి.)

నరసాపురం తాలూకా చెడుగుడు పోటీలు

దిగమర్రు, జనవరి 5: నరసాపురం తాలూకా దిగమర్రులో జేసీస్ చెడుగుడు పోటీలకమిటీ అధ్యర్యాన జనవరి 2, 3, 4 తేదీలు తాలూకా చెడుగుడు పోటీపందెములు జరుపబడెను తాలూకా పలుప్రాంతములనుండి 10 టీములు పాల్గొనినవి. పైనల్సు "వై. యం సి. ఎ" "ఆగర్తి పాలెం" మరియు "బైభీమ్" "ఆగర్తు" వచ్చిరి అందులో హోరాహోరిగా జరిగిన ఆట ఫైనల్సులో వై. ఎం. సి ఎ ఆగర్తి పాలెం విన్నర్సుగాను, బైభీమ్-ఆగర్తి రన్నర్సుగాను వచ్చి వట్టు కమిటీ అధ్యక్షులు శ్రీ ఆర్. కె రావ్ గారు సభాపతులకు తెలియ జేసిరి.

4 వ తేదీ సాయంకాలము పథిలో పండితకవ్య విన్నర్సుకున్నూ, రన్నర్సుకు పండి పతకములున్నూ స్టేజిపై మెడల్సున్నూ ఇవ్వబడినవి. (ఓ వి.)

క్రికెట్ ఆటనిమిత్తం ఫిబ్రవరిలో నెహ్రూ సింహళ యాత్ర

కొలంబో, జనవరి 7: ఫిబ్రవరినెలలో పండితజవహర్‌లాల్ నెహ్రూ సింహళద్వీపానికి చేంచేసి అతిథిగా వున్నారని ఇప్పటి పార్లమెంటరీ వర్గాలవారు అంటున్నారు.

ఈ రావడం రాజకీయ పేత్రగా కాక క్రికెట్ ఆటగాడుగా వస్తారు మనం టున్నారు.

ఇండియా పార్లమెంటు సభ్యులు మందికిన్నీ సిలోన్ పార్లమెంటు 11 మందికిన్నీ ఈ క్రికెట్ పోటీ జరుగుతుంది. ఈ ఆటను ఫిబ్రవరిలో 8 వ ప్రారంభించాలని తాత్కాలికంగా నిర్ణయం చేసుకున్నారు.

రేడియో

ఆదివారం, జనవరి 10 తేదీ
విజయవాడ

ఉ॥ 6-55 వ్యాకరణం 7 తెలుగువార్తలు 7-15 మద్రాసు (బి) వరె 7-30 మద్రాసు వరె 8 అంగ్లమున వార్తలు

మ॥ 1 మద్రాసువరె 1-30 మద్రాసు (ఎ) వరె 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగువార్తలు 4 బొమ్మరిల్లు.

సా॥ 5-30 వై తాతియ్య: క్లారినెట్ 8 గీతాలు. ఎమ్ పి పరపతాజా 6-15 జానపద ప్రకటనలు వాతావరణం 6-20 భజన (ర) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగువార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మలయమారుతుడ్ భాగ్ పొరంగి (ర) తి సంధ్యావందనం శ్రీనివాసరావు 9 అంగ్లమున వార్తలు 9-15 గీతాలు ఎమ్. వి. పరపతాజా (ర).

మద్రాసు (ఎ)

ఉ॥ 6-55 వ్యాకరణం 7 వాద్యపమ్మేళం 7-15 తిమిళమున వార్తలు 7-30 ఉదయగానము 8 అంగ్లమున వార్తలు

మ॥ పి. యస్. రామమూర్తి (గాత్రం) 1-30 గీతమంజరి (ర) 1-40 హిందీలో వార్తలు 1-50 గీతకోహారం (ర) 2 తిమిళమున వార్తలు 2-10 గానమంజరి (ర) 2-30 గీతకోకుచ్చం 8 కె. సుబ్రహ్మణ్యం వీణ 4 అనుపల్లవియల్ (తిమిళ వాటిక) 4-15 సుయోధన (కన్నడ వాటిక) 4-30 పాశ్చాత్య సంగీతం (ర)

సా॥ 5-30 ఎస్ వి. కృష్ణమూర్తి (గాత్రం) 6 అంగ్లమున వార్తలు జానపద ప్రకటనలు, వాతావరణం 6-10 ఇ ఆర్. దేవకి టి. ఎస్ సుశీల 6-45 ఎస్. వరసింహులు 7-15 తిమిళమున వార్తలు 7-30 సంధ్యా గానం (ర) 7-45 పి లీల (గాత్రం) 8-30 మద్రాసు (బి) వరె 9 అంగమున వార్తలు 9-15 ఎమ్ యస్. గోపాల అయ్యర్ (గాత్రం), 9-45 పాశ్చాత్య సంగీతం (ర)

మద్రాస్ (బి)

ఉ॥ 6-55 మద్రాసు (ఎ) వరె, 7 తెలుగువార్తలు, 7-15 వాతావరణ సూచన, 7-30 పిల్లల కార్యక్రమం (తిమిళం), 8 మద్రాసు (ఎ) వరె

మ॥ 1 మద్రాసు (ఎ) వరె, 1-30 అంగ్లమున వార్తలు, 1-40 గీతకోహారం (ర), 1-50 తెలుగువార్తలు, 2 కణపు. నిలయ విద్వాంసుడు, 2-15 ఆటవిడుపు, 3 మద్రాసు (ఎ) వరె, 4 టి ఎస్. భగవతి (ర), 4-15 ఎమ్. సత్యం (ర), 4-30 మద్రాసు (ఎ) వరె, 6-10 వీణ, వయొలిన్ (ర), 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగువార్తలు, 7-30 మద్రాసు (ఎ) వరె, 7-45 శ్రోతల పరిచయం, 8 మద్రాసు (ఎ) వరె, 8-30 మణి కృష్ణమూర్తి: వయొలిన్, 9 మద్రాసు (ఎ) వరె, 9 45 ఆటలు (ర), 10 శ్రోతలు శ్రోతల పాటలు (ర).

హైదరాబాదు

ఉ॥ 6-55 సుప్రభాత్ (ర), 7 తెలుగువార్తలు, 7-15 శాస్త్రీయ సంగీతము, 7-45 మార్కస్ వాయ్యాస్, గీత్, 8 అంగ్లమున వార్తలు, 8-15 హిందీలో వార్తలు, 8-30 మధుమాధవ్ భాజ్, ఖయాల్, 8-45 మార్కస్ మాయ్యాసు: గీత్, 9 అంగ్లమున వార్తలు, 9-15 పిల్లల కార్యక్రమం (ఉర్దూ), 9-45 బాలవినోదం.

మ॥ 12-30 మిలేజులేగాజీ (ర), 12-50 మరాటీలో వార్తలు, 1 పథుమాదత్ భాజ్ ఖయాల్ పొరంగి, 1-30 పంగీతకచేరి (ర), 1-50 తెల